APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్

# వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 77 | ఆగస్టు 07 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## దేశంలోనే తొలిసారి.. ఏపీ హస్తకళలకు 'క్యూఆర్ కోడ్'

అమరావతి : ఏపీ హస్తకళలకు సాంకేతికతను జోడిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచన మేరకు దేశంలో తొలిసారిగా హస్తకళా ఉత్పత్తులకు క్యూఆర్ కోడ్ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. 'లేపాక్షి' ఆధ్వర్యంలో ప్రత్యేక క్యూఆర్ కోడ్ వ్యవస్థను ప్రారంభించారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే ఆయా కళాఖండానికి సంబంధించిన పూర్తి వివరాలు క్షణాల్లో అందుబాటులోకి రానున్నాయి. కళాఖండం చరిత్ర, సాంస్కృతిక విశిష్టత, దానిని రూపొందించిన కళాకారుడి పేరు, నైపుణ్యం, తయారీ విధానం క్యూఆర్ కోడ్‌లో రానున్నాయి. అలాగే ముడిసరుకు, తయారీ సమయం, వస్తువు కొలతలు కూడా తెలుసుకునే అవకాశం ఉంటుంది. ట్యాగ్, 'ఒక జిల్లా - ఒక ఉత్పత్తి'కి సంబంధించిన వివరాలు కూడా క్యూఆర్ కోడ్ ద్వారా అందుబాటులో ఉంటాయి. మొదటి దశలో రాష్ట్రంలోని ఎనిమిది ఐకానిక్ హస్తకళా ఉత్పత్తులకు ఈ క్యూఆర్ కోడ్ వ్యవస్థను అమలు చేస్తున్నారు. బొబ్బిలి వీణ, కలంకారీ పెయింటింగ్స్, సవర ఆదివాసీ పెయింటింగ్స్ వంటి ప్రముఖ హస్తకళా ఉత్పత్తులకు డిజిటల్ ప్రొఫైల్‌ను రూపొందించారు.

## లైంగిక దాడి కేసులో తరుణ్ తేజ్‌పాల్‌కు బాంబే హైకోర్టు షాక్

2013 నాటి లైంగిక దాడి కేసులో తెహల్కా మాజీ సంపాదకుడు తరుణ్ తేజ్‌పాల్‌ను బాంబే హైకోర్టులోని గోవా ధర్మాసనం దోషిగా నిర్ధారించింది. 2021లో మాపుస కోర్టు ఇచ్చిన తీర్పును ఈ ధర్మాసనం రద్దు చేసింది. జస్టిస్ డాక్టర్ నీలా గోఖలే, జస్టిస్ అమిత్ జమ్సందేకర్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఈ తీర్పును వెలువరించింది. ఐపీసీలోని సెక్షన్లు 376 (2) (F) 376(2) (K), 354-ఎ, 354 బీ కింద తరుణ్ తేజ్‌పాల్‌ను దోషిగా నిర్ధారించింది. అతడికి విధించిన శిక్షను ధర్మాసనం ప్రకటించనుంది. గోవా ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. కుమార్తె వయస్సు ఉన్న యువతితో అతడు ఈ విధంగా వ్యవహరించారని తెలిపారు. బాధితురాలు పదే పదే తిరస్కరించినప్పటికీ తేజ్‌పాల్ తన ప్రయత్నాలను కొనసాగించాడని పేర్కొన్నారు. అధికార మ్యాగజైన్ సంపాదకుడిగా అతడు గౌరవమైన స్థానంలో ఉన్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నిందితుడు తరుణ్ తేజ్‌పాల్‌కు గరిష్ఠంగా శిక్ష విధించాలని ఈ సందర్భంగా కోర్టుకు తుషార్ మెహతా విజ్ఞప్తి చేశారు.

# పునర్విభజన, మహిళా రిజర్వేషన్‌పై మళ్లీ కసరత్తు



న్యూఢిల్లీ : లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన, చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లులపై కసరత్తును కేంద్రం మళ్లీ ముమ్మరం చేసింది. ఈ నెల 13వ తేదీతో పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ముగియనున్న దృష్ట్యా ప్రయత్నాలు వేగవంతం చేసింది. బుధవారం ఉదయం లోక్‌సభ ప్రారంభమైన కొద్దిసేపటికే ప్రతిపక్ష ఎంపీల నిరసనలతో వాయిదా పడింది. అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నేరుగా విపక్షనేత రాహుల్ గాంధీ చాంబర్‌కు వెళ్లి ఆయనతో సమావేశమయ్యారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను సభలో ఆమోదింపజేసుకునేందుకు సహకరించాలని కోరారు. మంత్రి విజ్ఞప్తిని రాహుల్ గాంధీ తిరస్కరించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అయోధ్య రామాలయంలో జరిగిన విరాళాల చోరీపై ఉభయసభల్లో చర్చను తక్షణమే చేపట్టాలని, గత నెల 20వ తేదీన ఢిల్లీలో విద్యార్థుల మీద పోలీసులు జరిపిన లాఠీచార్జిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభలో ప్రకటన (తరువాయి 2వ పేజీలో)

# మెటా సంస్థపై అరవింద్ కేజ్రీవాల్ ఆగ్రహం



ఢిల్లీ : మెటా సంస్థపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌లో తన ఖాతాను ఎందుకు నియంత్రించారని ఆయన ప్రశ్నించారు. తన అకౌంట్ నియంత్రణపై మెటా అధికారులను ప్రశ్నిస్తే సరిగా సమాధానం ఇవ్వడం లేదని, ఈమెయిల్ పంపినా కూడా స్పందించడం లేదన్నారు. ప్రధాని మోదీ ఒత్తిళ్లకు తలగొద్దని మోటా సంస్థకు కేజ్రీవాల్ సూచించారు.

# ఏపీ కేబినెట్ ముందుకు 30కి పైగా అజెండా అంశాలు..




అమరావతి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం గురువారం) సచివాలయంలో జరగనుంది. ఈ సమావేశంలో 30కి పైగా కీలక అజెండా అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. 'అమరావతి ఐ' ప్రాజెక్టుకు రీ-టెండర్లు పిలవడంతో పాటు, ఈ ప్రాజెక్టు కోసం గరిష్ఠంగా 10 ఎకరాల అదనపు భూమిని లీజుకు ఇవ్వాలనే ప్రతిపాదనపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. క్వాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్ నిర్మాణ పనులను ఎల్ అండ్ టీ కు అప్పగించడంపై చర్చించనున్నారు. రూ.1,002.49 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు రుణ సమీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశముంది. అసెంబ్లీ, హైకోర్టు భవనాల డిజైన్ల కోసం అదనపు కన్సల్టెన్సీ వ్యయంపై కేబినెట్‌లో చర్చ జరగనుంది. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయాన్ని రూ.206.60 కోట్లకు పెంచే ప్రతిపాదనను మంత్రివర్గం పరిశీలించనుంది. అమరావతిలో భూ కేటాయింపులపై జీఓఎమ్(+శీవీ) చేసిన సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలుపనుంది. ల్యాండ్ పూలింగ్ రైతులకు చెల్లించాల్సిన యాన్యుటీ కోసం రూ.300 కోట్ల రుణానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. వైకుంఠపురం ఇనాం భూముల వివాద పరిష్కారంపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. దేవాదాయ శాఖకు రూ.122.20 కోట్ల చెల్లింపుపై మంత్రివర్గం చర్చించనుంది. విశాఖపట్నంలోని వెలంపేట స్లమ్ పునరాభివృద్ధికి ప్రత్యేక సడలింపులు కల్పించే ప్రతిపాదనను కేబినెట్ పరిశీలించనుంది. 177 పేద కుటుంబాలకు రూ.28.44 కోట్ల వ్యయంతో గృహ నిర్మాణ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. భీమవరం, మార్కాపురం, నంద్యాలలో కొత్త అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల(ఖణూ) ఏర్పాటుతో పాటు పలు యూడీఏల పరిధుల మార్పులు, విలీనాలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. 'పాదచారుల భద్రత విధానం--2026'కు కేబినెట్ ఆమోదం తెలపనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, రోడ్ సేఫ్టీ ఆడిట్ల అమలుకు కొత్త విధానంపై చర్చించనున్నారు. విద్యా, వైద్య సంస్థలకు కేటాయించిన భూముల లీజు గడువును పొడిగించేందుకు అవసరమైన చట్ట సవరణలపై మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. మున్సిపల్ భూముల లీజులను 25 ఏళ్లకు మించి పునరుద్ధరించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ దిశా బిల్లు సవరణలపై కేబినెట్ చర్చించనుంది. చేపల, రొయ్యల సాగు ఫారాలకు యూనిట్‌కు రూ.1.50 రాయితీ విద్యుత్ టారిఫ్‌ను 2026 జూన్ 1 నుంచి కొనసాగించే ప్రతిపాదనపై మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది.

# హైదరాబాద్‌లో తగ్గిన పోలింగ్ కేంద్రాలు

హైదరాబాద్ సిటీ: హైదరాబాద్‌లో పోలింగ్ కేంద్రాల సంఖ్య తగ్గింది. జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో ప్రస్తుతం 4,062 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. హేతుబద్ధీకరణలో భాగంగా 3,995కు తగ్గించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1200లోపు ఓటర్లు ఉండాలి. నగరంలోని నాలుగు కేంద్రాల్లో 1200 కంటే ఎక్కువ ఓటర్లు ఉండగా.. 71 ప్రాంతాల్లో 800 నుంచి 1000 మంది ఓటర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో తక్కువ ఓటర్లు ఉన్న కేంద్రాలను విలీనం చేస్తూ, ఎక్కువ ఓటర్లు ఉన్న చోట కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో 71 పోలింగ్ కేంద్రాల విలీనం జరుగగా నాలుగు కొత్త కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. 94 కేంద్రాల లొకేషన్ మార్చినట్టు జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ కర్ణన్ తెలిపారు.

# చరిత్రలో తొలిసారి..దుబాయ్ లో 2 రోజుల వ్యవధిలో ఇన్ని పేలుళ్లా?



ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన మహానగరంగా చెప్పే దుబాయ్ లో పరిస్థితులు అనూహ్య రీతిలో ఉంటున్నాయి. ఇరాన్ - అమెరికా మధ్య జరుగుతున్నయుద్ధం తర్వాత నుంచి ఈ దేశంలో అనిశ్చితి పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి. దుబాయ్ చరిత్రలో తొలిసారి రెండు రోజుల వ్యవధిలో చోటు చేసుకున్న పేలుళ్లు ఇప్పుడు పెను సంచలనంగా మారాయి. దుబాయ్ ప్రభుత్వం అమలు చేసే కఠిన చర్యలతో పాటు.. అక్కడి చట్టాలను అనుసరిస్తే.. అక్కడ ఏం జరుగుతుందన్న వివరాలు పెద్దగా బయటకు రాని పరిస్థితి. పూర్తిగా దుబాయ్ ప్రభుత్వ అధికారిక ప్రకటనలను పరిగణలోకి తీసుకొని మాత్రమే చెప్పే పరిస్థితి. అయితే.. అంతర్జాతీయ మీడియాతో పాటు.. ఇతర దేశాల్లోని మీడియా ప్రసారం చేసే వార్తలతో ఇలా జరిగి ఉంటుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇంతకూ అసలేం జరిగింది? అన్న వివరాల్లోకి వెళితే.. కేవలం రెండు రోజుల వ్యవధిలో రెండు పేలుళ్లు చోటు చేసుకున్నాయి. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. ఫలానా వారు దాడికి పాల్పడి ఉంటారన్న అంచనానే తప్పించి.. ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ కానీ.. మరే దేశం కానీ దుబాయ్ లో చోటు చేసుకున్న పేలుళ్లకు తామే బాధ్యులమన్న ప్రకటన చేయలేదు. ఆగస్టు 3న దుబాయ్ లోని షేక్ జాయెద్ రోడ్డులోని ఒక కార్ షోరూంలో జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడులో ఒక భారతీయ యువకుడు మరణించగా.. ఐదుగురు గాయపడ్డారు. మరో ఉదంతం బుధవారం (భారత కాలమానం ప్రకారం ఉదయం 6.10 గంటల ప్రాంతంలో) చోటు చేసుకుంది. ఓడరేవు అయిన జెబెల్ అలీ జోన్ లో కేవలం ఇరవై నిమిషాల వ్యవధిలో ఏడు వరుస భారీ పేలుళ్లు చోటు చేసుకోవటం షాకింగ్ గా మారింది. అయితే.. ఈ వరుస పేలుళ్లలో ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లలేదని దుబాయ్ ప్రభుత్వం ప్రకటించింది. నాసా థర్మల్ ఇమేజరీ ప్రకారం చూస్తే.. జెబెల్ అలీ పోర్టు సమీపంలోని ఒక ఇండస్ట్రియల్ వర్క్ షాప్ లో ఈ ప్రమాదం జరిగిందంటున్నారు. దీన్ని ఒక ఫ్యూయల్ డిపోగా కూడా చెబుతున్నారు. ఈ వరుస పేలుళ్ల కారణంగా అక్కడున్న పలు ట్రక్కులు.. కారవాన్లు పూర్తిగా కాలిపోయినట్లుగా తెలుస్తోంది. ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లలేదని దుబాయ్ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఒక వర్క్ షాపులో జరిగిన అగ్నిప్రమాదం కారణంగానే అక్కడున్న ట్రక్కులు పేలి.. భారీ శబ్దాలు వచ్చినట్లుగా ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అదే సమయంలో అంతర్జాతీయ మీడియా వెర్షన్ చూస్తే.. అమెరికా - ఇరాన్ యుద్ధ నేపథ్యంలో యెమెన్ దేశానికి చెందిన హౌతీ తిరుగుబాటుదారులు క్షిపణి.. డ్రోన్ దాడులకు పాల్పడి ఉండొచ్చని ఇరాన్.. ఇరాకీ మీడియా సంస్థలు అంచనా వేయటం గమనార్హం. ఈ పేలుళ్లకు బాధ్యతను ఇప్పటివరకు ఏ సంస్థా తీసుకోలేదు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సర్కార్ సైతం ఎలాంటి అధికారిక క్షిపణి దాడి అంశాన్ని ధ్రువీకరించలేదు. దుబాయ్ చరిత్రలోనే ఇలాంటి ఘటనలు గతంలో జరగని నేపథ్యంలో.. ఇలాంటి ఉదంతాలు జరిగినప్పుడు ప్రజలు తమ చేతుల్లో ఉన్న స్మార్ట్ ఫోన్లతో ఫోటోలు.. వీడియోలు తీసి పోస్టు చేసుకునే తీరుపై కఠిన నిబంధనల్ని అమలు చేస్తోంది. ప్రమాదాలు.. పేలుళ్లు.. సైనిక మోహరింపులు.. సున్నిత ప్రాంతాలకు చెందిన అంశాల్ని రికార్డు చేయటం.. వాటిని సోషల్ మీడియాలో షేర్ చేయటం తీవ్రమైన నేరం. ఇందుకు తగ్గట్లే జెబెల్ అలీ పేలుళ్లను రికార్డు చేసి సోషల్ మీడియాలో పోస్టు చేసిన ఇద్దరిని దుబాయ్ పోలీసులు వెంటనే అరెస్టు చేశారు. దీంతో స్థానికులు ఎవరూ వీడియోలను షేర్ చేయకుండా గప్ చిప్ గా ఉంటున్నారు. దీంతో దుబాయ్ లోపల అసలేం జరుగుతుందన్న దానిపై ఒకలాంటి స్పష్టత రాని పరిస్థితి. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. గతంలోనూ సరిగ్గా ఇదే తరహాలో పేలుళ్ల ఉదంతం 2021 జులైలో చోటు చేసుకున్నట్లుగా చెబుతారు. ఆ తర్వాత రెండు రోజుల వ్యవధిలో ఇలా పేలుళ్లు చోటు చేసుకోవటం దుబాయ్ చరిత్రలోనే తొలిసారి అన్న మాట బలంగా వినిపిస్తోంది. ఇరాన్ కు చెందిన ప్రెస్ టీవీ, మెహర్ న్యూస్ సంస్థలు.. ఈ పేలుళ్లకు సంబంధించిన బ్రేకింగ్ న్యూస్ లను తొలిసారిగా ప్రసారం చేశాయి.

# క్యాడర్ రచ్చతో మచ్చ పడుతోంది!



పరామర్శ కావొచ్చు.. ప్రజల కోసం కావొచ్చు. కారణం ఏదైనా.. ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కాలు బయట పెడితే చాలు.. వైసీపీ వర్గాలు ఎంతలా చెలరేగిపోతాయన్న దానికి నిదర్శనంగా చాలానే ఉదంతాలు కనిపిస్తాయి. తాజాగా తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లికి జగన్ వెళ్లారు. పోగాకు రైతుల సమస్యలు తెలుసుకోవటానికి ఆయన ఈ పర్యటనను ఎంపిక చేసుకున్నారు. అయితే.. జగన్ పర్యటన సందర్భంగా వైసీపీ పరివారం చెలరేగిపోయారు. ప్రధాన రహదారులపై వాహనాలతో రచ్చ చేయటమే కాదు.. పెద్ద ఎత్తున విన్యాసాలు చేయటం.. నడిరోడ్డు మీద తాగుతూ డ్యాన్సులు చేయటం.. ఒకటి కాదు రెండు కాదు ఎన్ని చేయాలో అన్ని చేసిన పరిస్థితి. వైఎస్ జగన్ రావటానికి రెండు గంటల ముందు నుంచే రచ్చ మొదలైంది. భారీ ఎత్తున ఆయన అభిమానులు.. సానుభూతిపరులు టూవీలర్లు.. కార్లు.. ట్రాక్టర్లతో వీరంగం వేసిన వైనం చూస్తే.. సామాన్యులు ఆందోళనకు గురయ్యే పరిస్థితి. ఒక పార్టీ అధినేత వచ్చినప్పుడు హడావుడి సహజం. అదంతా ఉత్సాహభరితంగా ఉండాలే తప్పించి.. బలప్రదర్శనకు వేదికగా మారకూడదు. అలా జరిగితే.. సామాన్య ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఈ సందర్భంగా జగన్ పాదయాత్రను ప్రస్తావిస్తున్నారు. రాష్ట్రం మొత్తం పాదయాత్ర చేసినప్పుడు వైసీపీ క్యాడర్ వ్యవహరించిన తీరుకు.. అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి వైసీపీ వర్గీయుల తీరులో మార్పు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోందన్న విమర్శ ఉంది. చేతిలో అధికారంలో లేని వేళ.. రచ్చకు పెద్ద పీట వేసేలా వైసీపీ క్యాడర్ వ్యవహరిస్తే.. ప్రజల్లో తమ అధినేత ఇమేజ్ డ్యామేజ్ అవుతుందన్న విషయాన్ని గుర్తించకపోవటం గమనార్హం. ఈ తీరును కట్టడి చేయాల్సిన వైసీపీ నేతలు కొందరు పట్టనట్లుగా వ్యవహరిస్తుంటే.. మరికొందరు ఈ అతిని ప్రోత్సహిస్తున్న వైనం సరికాదన్న మాట వినిపిస్తోంది. తాజాగా జగన్ దేవరపల్లి పర్యటనను చూస్తే.. ఆయనను చూసేందుకు వైసీపీ శ్రేణులు భారీగా తరలి వచ్చాయి. ఆయన రావటానికి కొన్ని గంటల ముందే పెద్ద ఎత్తున వాహనాలతో వైసీపీ శ్రేణులు దేవరపల్లికి చేరుకున్నాయి. దీంతో.. రాజమహేంద్రవరం నుంచి ఏలూరు,జంగారెడ్డి గూడెం ప్రాంతానికి వెళ్లే వారంతా తీవ్ర అవస్థలకు గురయ్యారు. దీనికి కారణం.. జగన్ పర్యటన జరుగుతున్న దేవరపల్లి ఈ మార్గానికి అత్యంత కీలకం. హెలిప్యాడ్ నుంచి పోగాకు వేలం కేంద్రానికి జగన్ చేరుకోవటానికి దాదాపు గంటన్నర సమయం పట్టటం చూస్తే.. వైసీపీ శ్రేణులు ఎంత భారీగా తరలి వచ్చాయో అర్థమవుతుంది. ప్రతిపక్షంలో ఉన్న పార్టీ ఏదైనా.. దాని అధినేత వస్తున్నప్పుడు హడావుడి మామూలే. కాకుంటే.. ఇలాంటి సందర్భాల్లో అత్యుత్సాహం ప్రదర్శించటం మంచిది కాదు. అది పార్టీ ఇమేజ్ ను.. పార్టీ అధినేత ఇమేజ్ ను దెబ్బ తీస్తుందన్న విషయాన్ని వైసీపీ వర్గాలు ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాను చేసే పర్యటనల సందర్భంగా చోటు చేసుకుంటున్న పరిణామాలపై జగన్ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారా? లేదా? అన్నది ప్రశ్నగా మారుతోంది.

# ఢిల్లీ డేంజర్.. కుట్రల్లో చిక్కుకోవద్దు



న్యూఢిల్లీ : దేశ రాజధాని గురించి ఎన్‌డీఏ రాజ్యసభ ఎంపీలకు ప్రధాని మోదీ జాగ్రత్తలు చెప్పారు. ఢిల్లీ ప్రమాదకర ప్రదేశమన్నారు. లూటియన్స్ జోన్‌లో అప్రమత్తంగా ఉండాలని.. కుతంత్రాల వలలో చిక్కుకోవద్దని సూచించారు. ఎవరిని కలుస్తున్నారో, ఎక్కడ కలుస్తున్నారో మెలకువతో వ్యవహరించాలన్నారు. బుధవారం ఉదయం 37 మంది ఎన్‌డీఏ రాజ్యసభ ఎంపీలతో ఆయన అల్పాహార విందు సమావేశం ఏర్పాటుచేశారు. గంటపాటు భేటీ సాగింది. ఎంపీ లెటర్‌హెడ్ దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని ప్రధాని వారికి సూచించారు. ఈ సందర్భంగా ఢిల్లీ రాజకీయాలపై కొన్ని టిప్స్ ఇచ్చారు. ఎవరితోనైనా ఫోన్లో గౌరవంగా మాట్లాడాలని అన్నారు. ఈ ఎంపీల్లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, ఆప్ నుంచి బీజేపీలోకి వచ్చిన ఎంపీలు కూడా ఉన్నారు. పార్లమెంటుకు తప్పనిసరిగా హాజరు కావాలని.. నూరు శాతం హాజరు ఉండేలా చూసుకోవాలని.. ప్రతి రోజూ పార్లమెంటు గ్రంథాలయంలో కనీసం ఒకట్రెండు గంటలు గడపాలని సూచించారు. యువతతో మమేకం కావాలని.. ఎంపీలాడ్స్ నిధులను నియోజకవర్గాల్లో యువజనులు, క్రీడా కార్యకలాపాలకు ఉపయోగించాలన్నారు.

# తమిళనాడులో జెన్‌జీకి ప్రత్యేక పథకాలు



చెన్నై: దేశంలోనే తొలి ఏఐ సిటీని, ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది. టీవీకే ప్రభుత్వం తొలి బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థికమంత్రి మరియా విల్సన్ బుధవారం ఉదయం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. జెన్‌జీ కోసం పలు ప్రత్యేక పథకాలను ప్రకటించారు. అంతర్జాతీయ నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని, ప్రయోగశాలను, ఐఐ క్వాంటమ్ సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు గల సాధ్యాసాధ్యాలపై పరిశీలనకు రూ.5 కోట్లు కేటాయించారు. 11వ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్లతో పాటు హెల్మెట్లు, వాటర్ బాటిళ్లను కూడా అందిస్తామన్నారు. కళాశాలలో చదివే విద్యార్థులకు ల్యాప్‌ట్యా?పలు పంపిణీ చేస్తామన్నారు. రూ.90 కోట్ల వ్యయంతో 5 పారిశ్రామిక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. వెట్రి నైపుణ్యాభివృద్ధి పథకం ద్వారా 12 లక్షల మంది కాలేజీ విద్యార్థులు, లక్షమంది నిరుద్యోగులకు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తామన్నారు. 2031లోగా ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీలలో చదివే 5 లక్షల మంది యువకులకు ఏఐపై శిక్షణ అందిస్తామన్నారు. విద్యుత్ వాహనాల మరమ్మతు పనుల కోసం వచ్చే ఐదేళ్లలో 12,500 మంది యువకులకు మెకానిక్ శిక్షణ ఇస్తామని చెప్పారు.

# నైనీ గని నుంచి ఎస్‌టీపీపీకి చేరిన తొలి బొగ్గు రైలు

### డిప్యూటీ సీఎం హర్షం

మంచిర్యాల : మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు రావడం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. గురువారం ఈ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు నైనీ బ్లాక్ నుంచి బొగ్గు లోడ్‌తో రైల్వే వ్యాగన్ వచ్చింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. రాష్ట్రంలో విద్యుత్ లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. దేశ అవసరాలకూ సింగరేణి బొగ్గు కీలకమని గుర్తు చేశారు. కొత్త కోల్ బ్లాకుల కోసం ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. సింగరేణిని కాపాడుకుంటామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నైనీ గనుల నుంచి బొగ్గు రాకతో సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు ఆ కొరత తీరిందని వివరించారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కి రైలు వ్యాగిన్ చేరుకోగానే.. ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. 59 బాక్స్ వ్యాగన్లలో మొత్తం 4,000 టన్నుల జీ-10 రకం బొగ్గు ఒడిశాలోని నైనీ గని నుంచి గురువారం ఉదయం జైపూర్‌కు చేరుకుంది. సింగరేణి కాలరీస్ నుంచి 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా రాష్ట్రం వెలుపల ఉన్న గని నుంచి బొగ్గు ఉత్పత్తిని సాధించి సొంత థర్మల్ ప్లాంట్‌కు రవాణా చేయడం ఇదే తొలిసారి.

# పునర్విభజన, మహిళా రిజర్వేషన్‌పై మళ్లీ కసరత్తు

(1వ పేజీ తరువాయి) చేయాలంటూ తాము చేస్తున్న డిమాండ్లను అంగీకరించేవరకూ ప్రభుత్వానికి సహకరించేది లేదని రాహుల్ స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్, గౌరవ్ గొగోయ్ కూడా పాల్గొన్నారు. 50 నిమిషాలపాటు జరిగిన ఈ భేటీ అనంతరం కిరణ్ రిజిజు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, హోం మంత్రి అమిత్ షాను కలిసి రాహుల్ గాంధీ వైఖరిని వారికి తెలియజేసినట్లు సమాచారం. గత 10 రోజుల్లో రాహుల్‌తో రిజిజు సమావేశం కావటం ఇది రెండోసారి. మంగళవారం రాత్రి కూడా రాహుల్‌కు కిరణ్ రిజిజు ఫోన్ చేసి మాట్లాడినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మరోవైపు, సమాజ్‌వాదీపార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, డీఎంకే అధినేత స్టాలిన్‌తో కూడా ప్రభుత్వం సంప్రదింపులు ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. డీలిమిటేషన్‌తో దక్షిణాదికి నష్టం జరుగుతుందన్న భయాందోళనల నేపథ్యంలో.. జనాభాతో సంబంధం లేకుండా ప్రతీ రాష్ట్రంలో లోక్‌సభ సీట్ల సంఖ్యను 50 శాతం పెంచాలన్న క్లాజును ఈసారి బిల్లులో చేరుస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వనున్నట్లు సమాచారం.

మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్, డీలిమిటేషన్‌లకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించాలంటే లోక్‌సభలో 360 మంది, రాజ్యసభలో 164 మంది ఎంపీల మద్దతు (2/3 వంతుల మెజారిటీ) తప్పనిసరి. ఇటీవల ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు అనుకూలంగా 298 మంది ఎంపీలు మాత్రమే ఓటు వేశారు. అయితే, ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తదనంతర పరిణామాలతో తృణమూల్ కాంగ్రెస్ నిలువునా చీలి పలువురు ఎంపీలు ఎన్డీఏ గూటికి చేరిన విషయం తెలిసిందే. శివసేన(ఉద్ధవ్) పార్టీకి చెందిన ఏడుగురు ఎంపీలు సైతం ఏక్‌నాథ్‌షిండే సారథ్యంలోని శివసేనలో చేరిపోయారు. దీంతో ప్రస్తుతం ఎన్డీఏ బలం దాదాపుగా 320 వద్దకు చేరుకుంది. అయినప్పటికీ, మూడింట రెండొంతుల మెజారిటీ మార్కు(360) సమకూరలేదు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం విపక్షాలను కూడా బుజ్జగించే పనిలో పడింది. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల అనంతరం విజయ్ పార్టీ టీవీకేకు కాంగ్రెస్ మద్దతివ్వటంతో ఇండియా కూటమి నుంచి డీఎంకే వైదొలిగింది. దీంతో ఆ పార్టీకి చెందిన 22 మంది ఎంపీల మద్దతు సాధించడంపై కేంద్రం దృష్టి పెట్టింది. అయితే, ఇండియా కూటమికి దూరం జరిగినప్పటికీ.. ఎన్డీఏకు డీఎంకే దగ్గరవుతుందా అన్నది సందేహమే.

రాహుల్‌తో కిరణ్ రిజిజు భేటీ నేపథ్యంలో.. బుధవారం ఒక్కసారిగా రాజకీయవర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుత సమావేశాలలోపే బిల్లులను ఆమోదింపజేసుకునే మెజారిటీ సమకూరకపోతే.. ఈ నెల 16-18 తేదీల మధ్య పార్లమెంటును మరోసారి ప్రత్యేకంగా సమావేశపరచాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వార్తలు వెలువడ్డాయి. అయితే, బుధవారం రాత్రి కిరణ్ రిజిజు దీనిపై స్పష్టతనిచ్చారు. మహిళా, డీలిమిటేషన్ బిల్లులపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించే ప్రతిపాదన ఏదీ లేదని చెప్పారు. అంతకుముందు ప్రభుత్వ వర్గాలు సైతం.. ప్రస్తుత సమావేశాలు మరో వారం పాటు కొనసాగనున్న దృష్ట్యా.. బిల్లులను తీసుకొస్తే ఈ సమావేశాల్లోనే ప్రభుత్వం తీసుకొస్తుందని పేర్కొన్నాయి.

# ఏలూరు రి జర్వాయర్ లో పడి విద్యార్థి మృతి



జగ్గంపేట ఆగస్టు 6 జి ఎస్ బి వార్త : జగ్గంపేట మండలం బావవరం ఏలేరు రిజర్వాయర్‌లో విషాదం.... సోషల్ మీడియాలో వైరల్ రీల్స్ చూసి విహారయాత్రకు వెళ్లిన పాలిటెక్నిక్ విద్యార్థి మృతి.... సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ పాలిటెక్నిక్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల విహారయాత్ర విషాదంగా ముగింపు.... తాళ్లరేవు మండలం పటవల గ్రామానికి చెందిన వడ్డీ ప్రశాంత్ కుమార్ (18) నీటిలో మునిగి మృతి.... రిజర్వాయర్‌లోని లోతైన గోతిలో పడిపోవడంతో జరిగిన ప్రమాదం.... సమాచారం అందుకున్న జగ్గంపేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు.... తండ్రి మృతి, తల్లి దుబాయ్‌లో ఉపాధి కోసం ఉండగా కుమారుడి మృతి కుటుంబంలో తీవ్ర విషాదం.... వైరల్ రీల్స్ కారణంగా భావారం ప్రాంతానికి పెరుగుతున్న సందర్శకుల రద్దీ.... ప్రమాదకర ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు లేకపోవడంపై స్థానికుల ఆగ్రహం.... అధికారుల పర్యవేక్షణ లోపమే ప్రమాదాలకు కారణమని విమర్శలు.... ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.... ప్రమాదకర జలాశయాల వద్ద భద్రతా చర్యలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికుల డిమాండ్.....

# నూతన వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన... ఆర్ డీ ఓ. ఆర్ .శివ రాముడు

**బ్రిడ్జి నిర్మాణా రహదారికి భూసేకరణ, ప్రైవేట్ భూయజమానులతో ప్రజాభిప్రాయ ముఖాముఖి**



గోకవరం ఆగస్ట్ 6 :- జి ఎస్ బి వార్త : తూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండలం గోకవరం జాతీయ రహదారి ఠాణా సెంటర్ వద్ద నిర్మిస్తున్న నూతన వంతెన నిర్మాణం పనులను జిల్లా అధికారులు పరిశీలించారు. ఈ సందర్భముగా రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్‌డీఓ ఆర్. శివరాముడు మాట్లాడుతూ, రోడ్డు విస్తరణను రహదారి మధ్య నుండి ఇరుపక్కల 12 పాయింట్ 5 మీటర్ల వరకు పెంచుతామన్నారు ఈ కార్యక్రమంలో గోకవరం తహసీల్దార్. పి. రామకృష్ణ కలిసి గ్రామ పరిధిలో జాతీయ రహదారి (ఎన్‌హెచ్‌--516ఈ) మైనర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ పనులలో అలైన్‌మెంట్ పరిధిలో ఉన్న నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ప్రభావితమైన కొంతమంది ప్రైవేట్ భూ యజమానులతో ముఖాముఖిగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ వంతెన నిర్మాణ పనుల పరిశీలనలో మండల సర్వేయర్ .ఎన్. వెంకట శివ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ .అహ్మద్ వల్లి, వీఆర్ఓ. చంద్రకాంతం అధికారులు ఉన్నారు.

# సత్యదేవ జూనియర్ కళాశాల విద్యార్థులకు "డిపిటి వ్యాక్సిన్"



అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు - 6 : కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న శ్రీ సత్య దేవా జూనియర్ కళాశాల విద్యార్థులందరికీ బుధవారం డిపిటి వ్యాక్సిన్ వేసారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లైన పొన్నాడ సూరిబాబు మరియు హేమ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మూడు తీవ్రమైన మరియు ప్రాణాంతకమైన బ్యాక్టీరియల్ ఇన్ ఫెక్షన్ల నుండి ఈ డిపిటి టీకా రక్షణ కల్పిస్తుందని, ప్రతీ ఒక్కరూ ఈ వ్యాక్సిన్ పొంది ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని పొన్నాడ సూరిబాబు విద్యార్థులకు డిపిటి వ్యాక్సిన్ ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.వెంకట్ మరియు హిస్టరీ లెక్చరర్ రాజ్యలక్ష్మి ,పులి సుజాత (సిహెచ్ఓ),ఆశా వర్కర్స్. అమల,శ్రావణి,సత్య కళావతి,ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

# జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో జక్కంపూడి రామ్మోహన్ రావు జయంతి వేడుకలు




జగ్గంపేట ఆగస్టు 6 జి ఎస్ బి వార్త : : జగ్గంపేట మండలం స్థానిక జగ్గంపేట గ్రామంలో మాజీ శాసనసభ్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ మెంబర్ జ్యోతుల చంటిబాబు పిలుపుమేరకు ఆయన పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జ్యోతుల రామస్వామి ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు 73వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముందుగా స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ చేశారు, ఈ సందర్భంగా జగ్గంపేట గ్రామం మాజీ ఉపసర్పంచ్ బండారు రాజా మాట్లాడుతూ ప్రజా నాయకులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి స్నేహితుడిగా, ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు తనదైన శైలిలో ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తూ, మాజీ మంత్రిగా అనేక పదవులను చేసిన మహా నాయకుడిగా, పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న నాయకుడు జక్కంపూడి రామ్మోహన్ రావు అని, ఆయన ఆశయాలు ఆయన చేసిన కార్యక్రమాలు నేటి తరానికి తెలియజేయడమే భాగంగా ఇటువంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమని, ఆయన కుటుంబ సభ్యులు అందరికీ కూడా ఈ సందర్భంగా ఆయన జయంతి ని పురస్కరించుకుంటూ శు భాకాంక్షలు తెలియజేస్తున్నామని అటువంటి నాయకుడి ఆశయాలను ప్రజా సేవా కార్యక్రమాలను నిరంతరం ప్రతి ఒక్కరు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంచి లక్ష్మణ్ దొర, నక్కిరెడ్డి నాగేశ్వరరావు, బోద్దిరెడ్ల చక్కరరావు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# లయన్స్ ఎలైట్ చే వైద్యుల సత్కారం




కాకినాడ ఆగస్టు 6(జిఎస్ బి వార్త) : సమాజానికి ఆరోగ్య సేవలు చేస్తున్న వైద్యులను లయన్స్ ఎలైట్ క్లబ్ ఘనంగా సత్కరించింది. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వైద్య రంగంలో సేవలు అందిస్తున్న వారిని ఎంపిక చేసి సత్కరించుకోవడం ఒక సాంప్రదాయంగా వస్తోందని లయన్స్ ఎలైట్ క్లబ్ వ్యవస్థాపకులు పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ముంజులూరి విశ్వేశ్వరరావు అన్నారు. లయన్స్ ఎలైట్ క్లబ్ అధ్యక్షులు నేదునూరి అనంత రామ లింగేశ్వర శర్మ, కార్యదర్శి సత్తి రవి రెడ్డి, క్లబ్బు సీనియర్ సభ్యులు సేవా ఋషి అయిన మైలవరపు సత్యనారాయణ ప్రభుతుల ఆధ్వర్యంలో 11 మంది వైద్యులను వైద్యుల దినోత్సవ సందర్భంగా వారి వారి చాంబర్లలో ఘనంగా సత్కరించి జ్ఞాపకం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాకినాడ చాప్టర్ అధ్యక్షులు డాక్టర్ కాదా వెంకటరమణ, ఆప్తమాలజి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నయన కంటి ఆసుపత్రి అధినేత డాక్టర్ రావుల శ్రీరామ, డాక్టర్ ఎంబిఆర్ శర్మ డాక్టర్ వాడ్రేవు రవి డాక్టర్ రామానంద రెడ్డి ,డాక్టర్ శ్రీరామచంద్రుడు ,డాక్టర్ హర్ష, డాక్టర్ జి ఎస్ ఎన్ మూర్తి ,డాక్టర్ ఉదయ శంకర్ ,డాక్టర్ నిశాంత్, డాక్టర్ శంకర్ లను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. డాక్టర్ కాదా వెంకటరమణ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో తమ సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని ప్రతిభావంతులను ప్రోత్సహించాలని అదే తమలక్ష్యమని చెప్పారు. అందుకోసం ప్రతి సంవత్సరం స్కాలర్షిప్లను మంజూరు చేస్తూ విద్యార్థిని విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తున్నామని డాక్టర్ కాదా వెంకటరమణ చెప్పారు .డాక్టర్ నయన శ్రీరామ్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలైన లయన్స్ మరియు రోటరీ ఇతర సంస్థ లు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా ఉన్నాయని చెప్పారు. కంటి విషయంలో ప్రజలను చైతన్య పరచవలసిన అవసరమెంతో ఉందని దానిపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాల్సిందిగా డాక్టర్ శ్రీరామ్ కోరారు .కాకినాడలో డాక్టర్ బాదం ఐ బ్యాంకు ద్వారా వేలాది మందికి దృష్టిని కల్పించిన గొప్పతనం డాక్టర్ బాదం బాలకృష్ణకు దక్కుతుందని డాక్టర్ శ్రీ రామ్ అన్నారు .దృష్టి ఎంత ముఖ్యమో నేత్రదానం కూడా అంతే ముఖ్యమని దీనిపై మరిన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహించాల్సిందిగా స్వచ్ఛంద సేవా సంస్థలను ఆయన కోరారు .డాక్టర్ వాడ్రేవు రవి మాట్లాడుతూ రోగులకు అత్యున్నత వైద్య సేవలను సకాలంలో అందించడమే తమ లక్ష్యమని, దానికోసం అవసరమైన ఏర్పాట్లు కూడా ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులో తీసుకొచ్చామన్నారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి శివకుమార్ ,మండలిక శాస్త్రి పలువురు పాల్గొన్నారు.

# నేడు కరప గ్రామం లో కలెక్టర్ సందర్శనలు వన్ విలేజ్ ఫోర్ విజిట్

**ఆర్ డి ఓ మల్లిబాబు**

కరప (జిఎస్ బి వార్త) : ఒక నెల ఒక గ్రామం నాలుగు సందర్శనలు కు సంబంధించి కరప చంద్రన్న సమావేశ మందిరము నందు నేడు కలెక్టర్ హరెంద్ర ప్రసాద్ నిర్వహించు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు సంబంధించి కాకినాడ రూరల్ నియోజకవర్గం ప్రత్యేక అధికారి ఆర్డీవో ఎస్. మల్లిబాబు గురువారం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పాల్గొనే ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. నియోజకవర్గస్థాయి సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమం విజయవంతం చేయాలని అందుకు సంబంధించిన ఏర్పాట్లు త్వరితగరితిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో ఆర్డిఓ తో పాటు. కాకినాడ రూరల్ తహసీల్దార్ ఎస్ పోతురాజు. కరప తహసీల్దార్ ఆకుల సరస్వతి. రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి. సతీష్. మండల డిప్యూటీ ఎంపీడీఓలు ఎస్ శ్రీనివాస రావు,కర్రి శ్రీనివాస్ రావు, ఏ ఓ నరసింహారావు, డి ఆర్ డి ఏ అధికారులు స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# పంచారామ క్షేత్రాలను జాతీయ టెంపుల్ టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలి

**కేంద్ర పర్యాటక శాఖ మంత్రికి ఎంపీ సానా సతీష్ బాబు విజ్ఞప్తి**




న్యూఢిల్లీ, ఆగస్టు 6(జిఎస్ బి వార్త): ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామ క్షేత్రాలను 'స్వదేశ దర్శన్ 2.0' కింద జాతీయ టెంపుల్ టూరిజం - పంచారామ శివ టెంపుల్ సర్క్యూట్ లిగా అభివృద్ధి చేయాలని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను గురువారం న్యూఢిల్లీలో కలిసి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రికి ప్రాజెక్ట్ సమగ్ర వివరాలను ఎంపీ సానా సతీష్ బాబు వినతిపత్రంతో అందజేశారు. ఈ సందర్భంగా అమరారం, ద్రాక్షారామం, సోమారం, కుమారారామం, క్షీరా రామం క్షేత్రాలను ఒకే ఆధ్యాత్మిక, పర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తే రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటకం, ఉపాధి అవకాశాలు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు విశేష ప్రోత్సాహం లభిస్తుందని ఎంపీ సానా సతీష్ బాబు కేంద్రమంత్రికి వివరించారు. బౌద్ధ, కృష్ణ సర్క్యూట్ల తరహాలో లి'పంచారామ శివ సర్క్యూట్'లిను దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా తీర్చిదిద్దాలని, ఇందుకోసం స్వదేశ్ దర్శన్ 2.0 పథకంలో చేర్చి ప్రత్యేక ప్రాజెక్టు నివేదిక (DPR) రూపొందించాలని కోరారు. అలాగే పంచారామ క్షేత్రాలను అనుసంధానించే అమరావతి--ద్రాక్షారామం, సామర్లకోట--ద్రాక్షారామం, పాలకొల్లు--భీమవరం రహదారులను నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడానికి కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ, ఎన్‌హెచ్‌ఏఐతో సమన్వయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ద్రాక్షారామంలోని శాసన సంపదను పరిరక్షించేందుకు ప్రత్యేక ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం, పురావస్తు సంపద డిజిటల్ డాక్యుమెంటేషన్ చేపట్టడం, పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతులు, డిజిటల్ గైడెన్స్, పార్కింగ్, సౌకర్యాల అభివృద్ధికి కేంద్రం సహకారం అందించాలని కోరారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖలతో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీ సానా సతీష్ బాబు తెలిపారు. పంచారామ క్షేత్రాలకు జాతీయ స్థాయి గుర్తింపు తీసుకురావడం, గోదావరి ప్రాంతాన్ని దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం తన లక్ష్యమని ఎంపీ సానా సతీష్ బాబు పేర్కొన్నారు.

# యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి . ఈగల్ టీమ్ సిఐ .




కాకినాడ సిటీ ఆగస్టు 6 జి ఎస్ బి వార్త : యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని ఈగల్ టీమ్ సిఐ వేంకటేశ్వరరావు అన్నారు. వ్యసన విముక్త భారత్ లక్ష్యంగా బ్రహ్మకుమారిస్ అంతర్జాతీయ ఆధ్యాత్మిక సంస్థ ఆధ్వర్యంలో రాజాజీ వీధిలోని ఓం శాంతి ఆశ్రమంలో గురువారం జరిగిన 10కోట్ల మందిచే ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తుపదార్థాలకు దూరంగా సన్మార్గంలో పయనించాలని సూచించారు. మత్తుపదార్థాలు వలన యువత పెడ త్రోవ పడుతోంది..మత్తుపదార్థాలు అమ్మినా, వినియోగించినా రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మత్తుపదార్థాల సమాచారం 1972టోల్ ఫ్రీ నెంబరుకు తెలియపరచాలని,తక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమాచారం ఇక్కడ వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. యువత ప్రవర్తనపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు. మత్తుపదార్థాల దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. యువత ను దేశ రక్షణకు అనుగుణంగా తీర్చి దిద్దాలని తల్లిదండ్రులకు సూచించారు. రాజస్థాన్, అస్సోం లో ప్రతీ ఇంట్లో ఒకరు దేశ రక్షణలో పాల్గొంటున్నారన్నారు. మత్తుపదార్థాలు అనర్థాలపై బ్రహ్మకుమారిస్ సంస్థ చేపట్టిన ప్రచారం అభినందనీయమని అన్నారు. మరో ముఖ్యఅతిథి విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్,నషా ముక్త భారత్ జిల్లా నోడల్ ఆఫీసర్ ఏవై. శ్రీనివాస్ మాట్లాడుతూ ధార్మిక సంస్థలు ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం ఎంతైనా అభినందనీయమని అన్నారు. యువత సన్మార్గంలో పయనించడానికి ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. బ్రహ్మకుమారిస్ జిల్లా ఇంచార్జి రజిని దీదీ మాట్లాడుతూ మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా 5500 సేవా కేంద్రాల ద్వారా 10కోట్ల మందిచే ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు. మత్తుపదార్థాలు, డ్రగ్స్ కు నుండి విముక్తి కలిగించడమే కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఈగల్ టీమ్ ఏఎస్ఐ ఆంజనేయులు, టీం సభ్యులు,మీనా అక్కయ్య, లక్ష్మి, చంద్రకళ,గంగ, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి

**రాజమహేంద్రవరం, ఆగస్టు 06** :తల్లి పాలతోనే బిడ్డలో వ్యాధినిరోధక శక్తి పెంపొందిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్ బేబీ రాణి అన్నారు. మాతా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్యాపురం -1,2 అంగన్వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సూపర్వైజర్ బేబీ రాణి తల్లులకు, గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. తల్లిపాల వలన బిడ్డకు ఆరోగ్యం పదిలంగా ఉంటుందని అన్నారు. బృహాలన్నపేట యుహెచ్సి హెచ్ వి ఆరోనోనమ్మ మాట్లాడుతూ తల్లిపాలు అమృతంతో సమానమని ఆమె అన్నారు. బిడ్డలకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా రూమ్ క్యాన్సర్ కు దూరంగా ఉండవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎ ఎన్ ఎంలు జమీల,జి. కుమారి,ఆశాలు వీరలక్ష్మి, రత్నకుమారి,అంగన్వాడీ వర్కర్లు చింతల దేవి, టి. విజయ, హెల్పర్లు నాగమణి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ శాఖ విడుదల చేసిన ప్రజాస్వామ్య వ్యతిరేక సర్కులర్ వెంటనే రద్దు చేయాలి

### రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవ తీర్మానం.



కాకినాడ సిటీ ఆగస్టు 6 జి ఎస్ బి వార్త : ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు, జర్నలిస్టులు ప్రవేశించకుండా తీసుకువచ్చిన జీవోపై ఎస్ఎఫ్ఐ-- కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాకినాడ కచేరి పేటలో ఉన్న సుందరయ్య భవనం వద్ద రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పలువురు ప్రజా సంఘాలు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉద్దేశించి సీనియర్ దళిత నాయకులు ఏ రామేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్ర సమస్యలు బయటకు వస్తాయని భయంతోనే ఇటువంటి జీవోలు తీసుకొచ్చారని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. దళిత నాయకులు రిటైర్డ్ ఇంజనీర్ పిల్లి రామారావు మాట్లాడుతూ ప్రజా సంఘాలు సహకారంతోనే అంబేద్కర్ హాస్టల్ నిర్మించుకోగలిగేయమని, అటువంటి ప్రజాసంఘాల హాస్టల్ లోకి రాకూడదని రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గ చర్యని విమర్శించారు. జర్నలిస్టు సంఘం నాయకుడు జిల్లా నాయకులు ఎం లక్ష్మణ్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో సమస్యల్ని బయటికి తీసుకొస్తామని భయంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి సర్కిలర్ ఇస్తుందని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కర్నూల్లో జరిగిన ఘటన మీద పది రోజుల్లో ప్రభుత్వం సర్కులర్ ఇవ్వడం, దుర్మార్గం, ఇటువంటి విచారణ లేకుండా ప్రభుత్వమే కావాలని ఈ సర్కులర్ ఇచ్చిందని విమర్శించారు. కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు ఎం రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను విద్యార్థులకు ఉన్న స్వేచ్ఛను అనగతొక్కడానికే ఈ సర్కులర్ ఇచ్చిందని విమర్శించారు. సిఐటియు కాకినాడ నగర నాయకులు పి వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులకు గొంతు నొక్కి సర్కిలర్ ప్రభుత్వం ఇవ్వడం కాదు, ఇప్పటికే అధికారులు, ప్రజాప్రతినిధులు సంక్షేమ హాస్టల్ పర్యవేక్షణ చేయాలని ఉన్నటువంటి ఉత్తర్వులు పకడ్బందీగా అమలు చేయాలని సర్కులర్ ఇవ్వాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి ఈశ్వరరావు మాట్లాడుతూ విద్యా సంస్థల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి, ఇటువంటి విధానాలు మానుకోవాలని చెప్పారు. సిఐటియు కాకినాడ రూరల్ కార్యదర్శి టి రాజా మాట్లాడుతూ పిల్లలకు పెట్టే వస్తువుల్ని దోచుకోవడానికి, హాస్టల్లో సమస్యలు బయటికి రాకుండా ఉండడం కోసం, హాస్టల్ని మూసి వేయడం కోసం ఇటువంటి జీవోను ప్రభుత్వం ఇచ్చిందని విమర్శించారు. ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు ఏ సూర్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ పేద, మధ్యతరగతి, దళిత విద్యార్థులకు చదువుని దూరం చేయడం, ఆసరా లేకుండా చేయడం కోసమే ఇటువంటి విధానాలను ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ-- కెవిపిఎస్ జిల్లా నాయకులు సిహెచ్ లోవరాజు, ఎం గంగా సూరిబాబు, సురేష్ కుమార్, సింహాచలంలు సంయుక్తంగా మాట్లాడుతూ హాస్టల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైనటువంటి రాష్ట్ర ప్రభుత్వం వాటిని పరిష్కారం చేయలేనటువంటి ప్రభుత్వం ఈ విధమైన సర్కులర్ జారీ చేసి సమస్యల్ని బయటకి తెలియకుండా ఉండడం కోసమే ఇటువంటి జీఓ తీసుకొచ్చిందని విమర్శించారు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ చీకటి జీఓలను రద్దు చేయాలని, లేనిపక్షంలో విద్యార్థి యువజన దళిత ప్రజాసంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కె సిద్దు, జి చిన్ని, బి గమినివేలు, డి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ శాసనసభ్యులు స్వర్గీయ కుడిపూడి చిట్టబ్బాయి విగ్రహం జోలికి వస్తే ఊరుకునేది లేదు


### వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి.. కాశి రామకృష్ణ



ఐ. పోలవరం ఆగస్ట్ 06 ( జియస్ బి వార్త)అమలాపురం మాజీ ఎమ్మెల్యే, దివంగత నాయకులు కుడిపూడి చిట్టబ్బాయి శిలా విగ్రహాన్ని అమలాపురం పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో ఎంతో బాధ్యతాయుతంగా మున్సిపాలిటీ అనుమతితో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా నెలకొల్పిన ఈ విగ్రహం వల్ల ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు కానీ, ఇతరత్రా ఆటంకాలు కానీ లేవు. అయినప్పటికీ, కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కొందరు కుట్రపూరితంగా ఈ విగ్రహాన్ని తొలగించడానికి ప్రయత్నిస్తున్నారు. దీనికోసం న్యాయస్థానాలను సైతం ఆశ్రయించడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేని విగ్రహాలు ఉన్నప్పటికీ, కేవలం ఈ విగ్రహాన్నే లక్ష్యంగా చేసుకుని తొలగించాలని చూడటం పూర్తిగా అన్యాయం మరియు దుర్మార్గమైన చర్య. ఈ విగ్రహం జోలికి వస్తే సహించేది లేదు. ప్రజాభిమానంతో ఏర్పాటైన విగ్రహాన్ని తొలగించాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయి.. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజాభావోద్వేగాలతో ఆడుకోవద్దని తీవ్రంగా హెచ్చరిస్తున్నాం. రాజకీయలతీతంగా కులం మతం లాంటి బేదాభిప్రాయాలు లేకుండా అమలాపురం పట్టణంలో శాంతియుత వాతావరణ కల్పించిన నాయకులు చిట్టబ్బాయి వైసిపి జిల్లా అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ తెలిపారు

# డీఎస్సీ అక్రమాలపై గర్జించిన వైఎస్సార్సీపీ :

### కాకినాడలో కన్నబాబు నేతృత్వంలో ఉవ్వెత్తున నిరసన



కాకినాడ సిటీ ఆగస్టు 6 జి ఎస్ బి వార్త : కూటమి ప్రభుత్వ హయాంలో జరిగిన డీఎస్సీ నియామకాల్లో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు కాకినాడ రూరల్లో నిరసనలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. స్థానిక సర్పవరం సెంటర్లో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ధర్నా, నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ రూరల్ మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్సార్సీపీ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు నాయకత్వం వహించారు. సిబిఐ విచారణకు డిమాండ్ ఈ సందర్భంగా కురసాల కన్నబాబు మాట్లాడుతూనిరుద్యోగులకు వరంగా మారాల్సిన డీఎస్సీ నియామకాల్లో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపించారు. అత్యంత పారదర్శకంగా జరగాల్సిన ప్రక్రియలో అక్రమాలు జరగడం సిగ్గుచేటని మండిపడ్డారు. దీనిపై సమగ్ర సిబిఐ విచారణ జరిపించాలని తమ పార్టీ ఒత్తిడి తెస్తున్నప్పటికీ కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు చూస్తుంటే "వారు తవ్విన గోతిలో వాళ్లే పడేలా ఉన్నారు" అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, నులుకుర్తి రామకృష్ణ (కిట్టు), ఐ శ్రీను, మామిడాల గౌతమ్ రాజు, గంజా సత్తిబాబు, బెజవాడ సత్యనారాయణ, పుల్లా చందు, చక్రి, గీసాల వీరబాబు, అనుసూరి ప్రభాకర్, జమ్మలమడక నాగమణి. నెమం మాజీ సర్పంచ్ రామదేవర సూర్య ప్రకాష్ (పెద్ద), కాకినాడ మాజీ మేయర్ సరోజ, పంతం ఇందిర, గోపిశెట్టి పద్మజ సత్యనారాయణ. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సార్వాలో ఎల్ నీనో ను ఎదుర్కొందాం



గోకవరం ఆగస్టు 6 జీ ఎస్ బి వార్త : జిల్లాలో ప్రస్తుత ఎల్ నీనో పరిస్థితులలో అడపాదడపా వర్షాలు, అధిక ఉష్ణోగ్రతలకు సార్వా వరి పంటలో చీడపీడలు ఎక్కువ అయ్యే అవకాశం ఉందని, రైతులు తగిన సస్య రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి బి వెంకటేశ్వర రావు తెలిపారు. గురువారం గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో స్థానిక సొసైటీ వద్ద రైతు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, వరిలో పలు చీడపీడల నివారణకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంనకు జిల్లా వ్యవసాయ అధికారి బి వెంకటేశ్వర రావు అధ్యక్షత వహించగా, జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. చల్లా వెంకట నరసింహారావు అతిథిగా హాజరైనారు. వ్యవసాయ అధికారి పి. రాజ రాజేశ్వరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మారుటేరు శాస్త్రవేత్తలైన డా. ఎన్ శ్రీనివాసరావు, ఆనంద్, అప్పారావు; వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డా. ప్రవీణ, డి ఆర్ సి ఏ డి.ఏ జయరామలక్ష్మి, కోరుకొండ ఎడిఎ డి. శ్రీనివాసరావు, ఉద్యాన అధికారి రిని, పశువైద్య ఏ డి ప్రభావతి, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, వి ఏ ఏ లు, మార్కెట్ కమిటీ చైర్మన్ భరత్ బాబు, సొసైటీ ప్రెసిడెంట్ వెంకటేశ్వర రావు, అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. చల్లా వెంకట నరసింహ రావు మాట్లాడుతూ, ఎల్ నీనో వర్షాభావ పరిస్థితి కి వరిలో ఆకునల్లి ఆశించి, ఆకులు ఎర్రబడితే, నివారణకు నీటిలో కరిగే గంధకం 3.0 మి. గ్రా . / లీటర్ నీటి కి కలిపి పిచికారీ చేయాలన్నారు. రంగంపేట మండలంలో మినుము పంటలో అధిక దిగుబడులు సాధించడం లో ఈ ప్రాంత రైతులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎల్ నీనో కి పాటించ వలసిన జాగ్రత్తలు తెలిపారు. వరి పంటలో ఎండాకు తెగులు ఆశించి, ఎండాకు సోకినట్లయితే, పాత నీటిని తీసి, ఆరగట్టి, తిరిగి నీరు పెట్టాలి. నత్రజని ఎరువుల వాడకం తాత్కాలికశీగా ఆపివేయాలి, మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ఎకరాకు 20 కిలోలు వేయాలి. తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటే, కాపర్ హైడ్రాక్సయిడ్ 2.0 గ్రా / లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. గడ్డి దుబ్బు తెగులు లేదా కాండం కుళ్ళు తెగులు కనిపిస్తే, నివారణకు టెబ్యూకోనజోల్ 2.0 మి. లీ./ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు డా. ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎలుకల నివారణకు, పంట పరిసరాల పరిశుభ్రత ముఖ్యం. గట్లను చెక్కుకొని, పొలం లో అక్కడక్కడ ఎలుక బుట్టలు అమర్చుకొంటే, వలస పోయే ఎలుకలు అందులో పడి చనిపోతాయి. ఎలుక బొరియల్లో పొగబారించాలి. బ్రోమాడియోలోన్ 2% ఎర మందును, (96 పాళ్ళు నూకలు, 2 పాళ్ళు నూనె, 2 పాళ్ళు బ్రోమాడియోలోన్ మందు మిశ్రమం) 10 గ్రాముల పొట్లాలు గా కట్టి, ఎలుక బోరియల వద్ద అమర్చాలి. రైతులు అందరూ సామూహికంగా చేపట్టాలన్నారు. కోతుల యాజమాన్యం వివరించారు.

డా. ఏ. ఆనంద్ మాట్లాడుతూ, వరి పంట లో మొవ్వు పురుగు నివారణకు, కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2.0 గ్రా లేదా క్లోరంట్రనిలిప్రోల్ 0.3 గ్రా లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి. లీ. లీటర్ నీటి కి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఏ డి ఏ జయరామ లక్ష్మి వరిలో నీరు, ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు విపులంగా వివరించారు. రైతు శిక్షణ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి పి. రాజ రాజేశ్వరి మాట్లాడుతూ, ఎల్ నీనో నేపథ్యంలో వ్యవసాయ శాఖ చేపడుతున్న పంటల వికేంద్రీకరణ, యాప్ ద్వారా ఎరువుల కొనుగోలు, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు వివరించారు. ఈ క్రాపింగ్, పంటల బీమా గురించి వివరించారు. అనంతరం రైతులు అడిగిన పలు సందేహాలకు శాస్త్రవేత్తలు పరిష్కారము తెలియజేసారు

# తూరంగిలో అనధికార లేఔట్ల తొలగింపు

### కౌడా అధికారుల చర్యలు



కాకినాడ సిటీ ఆగస్టు 06 జి ఎస్ బి వార్త : ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త కేసు నేపథ్యంలో కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలోని అనధికార లేఔట్లపై కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కౌడా) అధికారులు కొరడా ఝులిపించారు. గురువారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి, అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తూరంగి గ్రామంలోని సర్వే నెం. 218/1లోని సుమారు 10 ఎకరాలు, సర్వే నెం. 200/7, 200/8లలోని 2 ఎకరాల అనధికార లేఔట్లలో చర్యలు తీసుకున్నారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, ప్రహరీ గోడలు, ప్రధాన ప్రవేశ ద్వారాల గేట్లను తొలగించారు.

సదరు స్థలాల్లో ఎలాంటి అభివృద్ధి పనులూ చేపట్టకూడదని నిర్వాహకులకు స్పష్టం చేశారు. అనుమతులు లేని లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేయవద్దని, విక్రయ లావాదేవీలు జరిపితే సొంత బాధ్యత వహించాల్సి ఉంటుందని అధికారులు హెచ్చరించారు. భవిష్యత్తులో అక్రమ లేఔట్లపై చట్టపరమైన కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్లాట్లు కొనుగోలు చేసే ముందు కౌడా లేఔట్ అనుమతి ఉందో లేదో సరిచూసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలలో కౌడా ప్లానింగ్ ఆఫీసర్ మీనా కుమారి, ఏపీవో, పంచాయతీ కార్యదర్శి, విఆర్వోలు, సర్వేయర్లు మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో బంగారు వరలక్ష్మి కానుక -4కు విశేషా స్పందన..

### లక్కీడ్రాలో గెలిపొందిన 165 మంది మహిళలకు ఉచితంగా వరలక్ష్మి రూపులు, పట్టుచీరలు పంపిణీ..



దేవీపట్నం ఆగస్టు 6 జి ఎస్ బి వార్త : ఏజెన్సీ ప్రాంతమైన పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవిపట్నం మండలం, ఇందుకూరు పేట గ్రామం హైస్కూల్ గ్రౌండ్ లో బుధవారం నిర్వహించిన బంగారు వరలక్ష్మి కానుక -4 కార్యక్రమానికి విశేషా స్పందన లభించింది. మండలంలోని గ్రామాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. తొలిత విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గారు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతులు వరలక్ష్మి దేవికి పూజ నిర్వహించి, జ్యోతి ప్రజ్వాలన చేసి లక్కీ డ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయంగా, మహిళా మూర్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో, శ్రావణ మాసంలో మహిళలు ఎంతో సంతోషంగా వరలక్ష్మి పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో 2023 సంవత్సరంలో బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమానికి మహిళల నుంచి విశేష స్పందన రావడంతో ఈ ఏడాది కూడా బంగారు వరలక్ష్మి కానుక -4 నిర్వహిస్తున్నామని తెలుపారు. అనంతరం మండలానికి చెందిన పెద్ద రమణయ్య పేట, తెలిపేరు, కొండ మొదలు, దేవరం, పెద్దబింపల్లి, దొంగల రవిలంక, మంటూరు, కమలం పాలెం, పోతవరం, ఏనుగుల గూడెం, శరభవరం, బోనుగూడెం, ఎం.రవిలకం, ఇందుకూరు, ఫజుల్లాబాద్, ఇందుకూరు పేట తదితరులు గ్రామాలకు సంబంధించి లక్కీడ్రా నిర్వహించారు. డ్రాలో గెలిపొందిన 165మంది మహిళలకు కంబాల శ్రీనివాసరావు దంపతులు బంగారు వరలక్ష్మి రూపులు, పట్టుచీరలను ఉచితంగా పంపిణీ చేసారు. లక్కీ డ్రాలో గెలుపొందని 600 మంది మహిళలకు పట్టు చీరలు, పసుపు కుంకుమ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# బాలికల హాస్టళ్లలో అత్యవసర నంబర్ల ఫ్లెక్సీలు

### కాకినాడ 1-టౌన్ సీఐ దుర్గారావు

కాకినాడ సిటీ ఆగస్టు 6 జి ఎస్ బి వార్త : హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థినుల భద్రతే ధ్యేయంగా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. కాకినాడ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ బిందు మాధవ్ (ఐపీఎస్) ఆదేశాల మేరకు, ఎస్డీపీఓ పర్యవేక్షణలో వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని బాలికల హాస్టళ్లలో అత్యవసర సంప్రదింపు నంబర్లతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసినట్లు సీఐ మండల దుర్గారావు తెలిపారు.?ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థినులకు అత్యవసర సహాయం పొందే విధానంపై సీఐ అవగాహన కల్పించారు. ఏదైనా ఆపద లేదా సమస్యాత్మక పరిస్థితి ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే బోర్డులపై ఉన్న నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థినులు నిర్భయంగా చదువుకునేలా సురక్షితమైన వాతావరణాన్ని కల్పిస్తామని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ నిరంతరం అందుబాటులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# కాకినాడ జిల్లా విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

### డిస్కం రాష్ట్ర కార్యదర్శికి వినతి



అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు - 6 : కాకినాడ జిల్లాలోని విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా డిస్కం ప్రధాన కార్యదర్శి గణపతికి ఉద్యోగుల సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించి కోరారు. కాకినాడ జిల్లా విద్యుత్ ఉద్యోగుల ప్రాంతీయ కార్యవర్గం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణపతిని మర్యాదపూర్వకంగా కలుసుకుని, విద్యుత్ కార్మికుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇందులో ప్రధానంగా పెండింగ్ లో ఉన్న ప్రమోషన్లపై సత్వర నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కాకినాడ డివిజన్ లోని సీనియర్ ఆఫీస్ బేరర్ యొక్క మెడికల్ గ్రౌండ్స్ పై కార్పొరేట్ ఆఫీసుల నుండి సత్వరం పరిష్కరించాలని సవివరంగా తెలియజేసారు. కాకినాడ డివిజన్లలో రెగ్యులర్ మరియు జేఎల్ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి, సీనియారిటీ ప్రాతిపదికన వారికి పదోన్నతులు కల్పించాలని, విద్యుత్ ఉద్యోగుల అభ్యున్నతి, సంక్షేమానికి సంబందించిన పలు అంశాలు వినతిపత్రం ద్వారా తెలియజేసారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా ప్రాంతీయ కార్యవర్గ నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.

# ఆగష్టు 8న కొత్త సౌండ్ ఉత్పత్తుల ప్రదర్శన

**రాజమహేంద్రవరం, ఆగష్టు 06** : :విజయవాడకు చెందిన మెకోట్రానిక్స్, ది రాజమండ్రి సౌండ్ డలైటింగ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యర్యంలో దివాన్ చెరువు లోని ఎస్ వి పి సి కన్వెన్షన్ హాల్లో కొత్త పరిధి ఉత్పత్తుల పై ప్రదర్శన ఉంటుందని ది రాజమండ్రి సౌండ్ అండ్ లైటింగ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గుల్లిపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక తిలక్ రోడ్ లోని సత్యా సౌండ్స్ ఆవరణలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ప్రదర్శనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఈ ప్రదర్శనలో యేరుకొండ సౌండ్ సిస్టం, శ్రీ అంజనాద్రి ఎలక్ట్రానిక్స్, శ్రీ నారాయణ ఎలక్ట్రానిక్స్, ఆదిత్య ఎలక్ట్రానిక్స్ పాల్గొంటున్నాయని ఆయన తెలిపారు. 8వ తేదీన జరిగే కొత్త ఉత్పత్తుల ప్రదర్శనకు అందరూ ఆహ్వానితులేనని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. ఎలక్ట్రానిక్స్ పరిధిలో కొత్తగా వస్తున్న టెక్నాలజీని అందిపుచ్చుకొని ఈ ప్రదర్శన జరగబోతుందన్నారు. కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లా, రాజమండ్రి పరిసర ప్రాంత వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సెక్రటరీ పొట్నూరి వసంత్ కుమార్,ట్రెజరర్ బెవర రామారావు, గౌరవ అధ్యక్షులు బొట్ల సూర్యారావు,ఆల్తి వెంకటరమణ,మోత వీరాస్వామి,పి. ప్రకాశరావు, చెరుకూరి సురేంద్ర, సి హెచ్ శ్రీనివాస్,కోన శ్రీనివాస్, కొఠారి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమంతో మూడోయేటా పాలన : ఎమ్మెల్యే



సామర్లకోట, ఆగస్టు 6, జి ఎస్ బి వార్త : రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం మూడోయేట పరిపాలన బ్రహ్మాండంగా జరుగుతుందని, ఈ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప అన్నారు. గురువారం సామర్లకోట పట్టణ పరిధిలోని 26వ వార్డులో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇంటింటా తెలుగుదేశం, కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వల్లే కూటమి ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ మద్దతు లభిస్తుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని ప్రజలు గుర్తించినప్పటికీ, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అభివృద్ధి కనిపించకపోవడం సిగ్గుచేటన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా ప్రజల సహకారంతో కూటమి ఘనవిజయం సాధిస్తుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి అభివృద్ధిపై ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమం లో నాయకులు అడబాల కుమారస్వామి, కంటే జగదీష్ మోహన్, బలుసు వాసు, సరోజ వాసు, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, నిమ్మకాయల కిరణ్, అత్తిలి కృష్ణ, బొందల రామలక్ష్మి, గోలి సత్తిరాజు, పడాల వీరబాబు, దాట్ల శ్రీనివాస్, పైణ్ణి శ్రీనివాస్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అమలాపురంలో కుడుపూడి చిట్టబ్బాయి విగ్రహ ఏర్పాటు నిబంధనలు పరిశీలన పై కమిటీ ఏర్పాటు

### ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్....



అమలాపురం పట్టణంలోని R&B (రహదారులు, భవనాల శాఖ) స్థలంలో (R.S.No. 418) దివంగత కుడుపూడి చిట్టబ్బాయి విగ్రహాన్ని ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటు చేశారని, దీనివల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని దాఖలైన పిటిషన్లపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ స్పందించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ అంశంపై క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నివేదిక సమర్పించడానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రవిరాల, ఐ.ఎ.ఎస్. ఒక డివిజన్ స్థాయి విగ్రహ కమిటీ (Divisional-Level Statue Committee) ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వేమవరం గ్రామానికి చెందిన లింగోలు నారాయణరావు, అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన బొంతు వెంకట రమణలు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో W.P. (PIL) No. 59/2024 మరియు W.P. No. 5802/2024 పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై స్పందించిన ఉన్నత న్యాయస్థానం పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించింది.

నియమించిన కమిటీ సభ్యులు:

కలెక్టర్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి కమిటీ వివరాలు:

కమిటీ హెడ్ : రెవెన్యూ డివిజనల్ అధికారి (RDO), అమలాపురం

కన్వీనర్లు : మున్సిపల్ కమిషనర్, అమలాపురం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అమలాపురం సభ్యులు : సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, అమలాపురం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అమలాపురం విగ్రహ ఏర్పాటు ప్రాంతాన్ని గురువారం అమలాపురం ఆర్డీఓ సరలాదేవి, డి ఎస్పీ టి ఎస్ ఆర్ కె ప్రసాద్,పట్టణ సీఐ వీరబాబు, మున్సిపల్ కమిషనర్ నిర్మల కుమార్, తహసీల్దార్ దివాకర్ లు పరిశీలించారు. అమలాపురం మున్సిపల్ కౌన్సిల్ అనుమతి పొంది ఈ నిర్మాణం చేపట్టారని, ఇది ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బంది లేదని కమిషనర్ తెలిపారు. అయితే విగ్రహం పెట్టడానికి ఇంకా అనుమతులు కావాలని అధికారులు అంటున్నారు. ఇలా అయితే అమలాపురం లో చిట్టి అబ్బాయి విగ్రహం తప్పా మిగిలిన విగ్రహాలు రోడ్డు మార్జెన్ లో ఉన్నాయని స్థానికులు అంటున్నారు.

## ప్రజల విశ్వాసం, ఆధరణతో రాష్ట్రం అభివృద్ధి : డిసి సిబి చైర్మన్

పెద్దాపురం, ఆగస్టు 6, జి ఎస్ బి వార్త : ప్రజల విశ్వాసం, ఆశీస్సులు, ఆదరణతో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తోందని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. గురువారం పెద్దాపురం పట్టణంలోని 25వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజుతో కలిసి నిర్వహించిన "ఇంటింటికి కూటమి ప్రభుత్వం" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు స్థానిక సాయిబాబా ఆలయం, శ్రీరామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, సుభిక్షం కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం వార్డులోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పారదర్శక, ప్రజాకేంద్రీకృత పాలన కొనసాగుతోందని అన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, సామాన్య ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సౌకర్యాలు, రహదారులు, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కఠారి శ్రీను, ఓబులిశెట్టి గున్ని, రంధి సత్యనారాయణ, లక్ష్మణ్ దివాకర్, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



## డిఎస్సీ అక్రమాలకు భే షరతుగా విద్యా మంత్రి లోకేష్ రాజీనామా చెయ్యాలి

### రిలే దీక్షలో దవులూరి దొరబాబు డిమాండ్




సామర్లకోట, ఆగస్టు 6, జి ఎస్ బి వార్త : డి ఎస్సీ లో జరిగిన అక్రమాలకు భే షరతుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చెయ్యాలని వైసీపీ పెద్దాపురం ఇంచార్జి దవులూరి దొరబాబు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ స్కాంపై సీబీఐ విచారణ జరిపించాలని, డీఎస్సీ లీకేజీ, అక్రమాలకు బాధ్యత వహిస్తూ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని, ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి నెలకు రూ. 3000 చెల్లించాలని డిమాండ్ చేస్తూ సామర్లకోట రింగ్ రోడ్ సెంటర్ వద్ద డీఎస్సీకి వ్యతిరేకంగా వైసిపి శ్రేణులు గురువారం రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ శిబిరాన్ని నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ దొరబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ డీఎస్సీ పేరుతో, స్పోర్ట్స్ కోట పేరుతో కూటమి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. డీఎస్సీ పై సిబిఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. నేటి నుంచి తొమ్మిదో తేదీ ఆదివారం వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగితేయని,10వ తేదీన నియోజకవర్గంలో ర్యాలీ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దవులూరి సుబ్బారావు, ఆవాల లక్ష్మీనారాయణ, ఊబా జాన్ మోజేష్, నెక్కంటి సాయి ప్రసాద్, పాగా సురేష్ కుమార్, మన్యం చందర్రావు, కరణం రాజ్ కుమార్, కరణం భాను, ఇరుసుమల్ల సాయి, తలారి దొరబాబు, బొబ్బరాడ సత్తిబాబు, నేతల హరిబాబు, సేపేనీ రూపా సురేష్, తలారి దొరబాబు, పాలిక కుసుమ చంటిబాబు, చిట్టి మాని శ్రీనివాసరావు, మడికి మేరీ సోనియా, వారా సుధాకర్, మోరంపూడి రంగ, రెడ్డి లోవ కుమారి వాసు, తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆదిత్య ప్రో.ఛాన్సలర్ డా. సతీష్ రెడ్డి దంపతులు



పెద్దాపురం, ఆగస్టు 6, జి ఎస్ బి వార్త : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ మరిడమ్మ అమ్మవారి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా గురువారం ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి శృతి రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ పరిపాలనాధికారి కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేదాశీర్వచనం, శేష వస్త్రం, ప్రసాదం అమ్మవారి చిత్రపటం, అందించి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి దంపతులు ఆలయ అన్నదాన కార్యక్రమానికి లక్ష రూపాయల విరాళం అందజేశారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ కు తేజశ్విని ఎంపిక



సామర్లకోట, ఆగస్టు 6, జి ఎస్ బి వార్త : జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ సామర్లకోట పాఠశాలకు చెందిన కుమారి అల్లంపల్లి తేజస్విని సాయి 10వ తరగతి విద్యార్థిని జులై 26 వ తేదీన కాకినాడ డిఎస్సి గ్రౌండ్ లో జరిగిన సౌత్ జోన్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ పోటీలలో అండర్ 16 విభాగంలో పెంటాథ్లాన్ లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయింది. దానితో విద్యార్థిని అభినందించే కార్యక్రమం గురువారం పాఠశాలలో నిర్వహించారు. అల్లంపల్లి తేజస్విని సాయి తిరుపతి వెంకటేశ్వర యూనివర్సిటీలో ఆగస్టు 11 నుంచి 13 వరకు జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్ మీట్లో పాల్గొనడం జరుగుతుందని హెచ్ ఎం విజయలక్ష్మి చెప్పారు. ఈ సందర్భంగా తేజస్విని ప్రతిభను పాఠశాల హెచ్ఎం రాయుడు విజయలక్ష్మి, పిడి లు మేరి హవీలా, ఆర్ వరలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల కమిటీ చైర్మన్ భవాని, వైస్ చైర్మన్ పచ్చాకుల లోవరాజు తదితరులు కొనియాడుతూ అభినందించారు.

## వాకర్స్ యోగ - లాఫింగ్ క్లబ్ వారిచే పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, వృద్ధులకు వృద్ధాప్య పింఛన్లు పంపిణీ

**రాజమహేంద్రవరం, ఆగస్టు 06** : వాకర్స్ యోగ - లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ వారిచే స్థానిక ఎస్ కే వి టి డిగ్రీ కళాశాలలోని ఆనంద గార్డెన్స్ లో క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యక్షతన ముగ్గురు పేద విద్యార్థులకు ఉపకార వేతనములు, వృద్ధులకు వృద్ధాప్య పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా క్లబ్ డైరెక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్,గౌరవ సలహాదారులు మావూరి రామకృష్ణ, జాలి వాకర్ రొక్కం గోపాలరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె రామినాయుడు చేతులమీదుగా ముగ్గురు విద్యార్థులకు మొత్తం రూ.28000 ఉపకార వేతనములుగా అందజేశారు. అనంతరం ఒక్కొక్క వృద్ధునికి రూ 500 రూపాయల చొప్పున 80 మందికి 40,000 రూపాయలు అందజేశారు. మాచవరపు భాస్కరరావు (ఆర్ సి వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్) వృద్ధులకు అల్పాహారం అందించారు. కే. గీత విజయలక్ష్మి 20 మందికి ఒక కేజీ చొప్పున బియ్యం పంపిణీ చేశారు. అనారోగ్యంతో ఉన్న వాచ్ మెన్ కుటుంబానికి ఐ. విజయలక్ష్మి 20 కేజీల బియ్యం అందజేశారు.బూసి సింహాచలం అనే వృద్ధ మహిళ మట్టి ఖర్చుల నిమిత్తం క్లబ్ తరపున రూ 1500 అందించారు. ఈ కార్యక్రమం క్లబ్ సెక్రటరీ గుబ్బల గంగాభవాని ఆధ్వర్యంలో జరిగింది.

## జక్కంపూడి పోరాటాలు స్ఫూర్తి కావాలి



సామర్లకోట, ఆగస్టు 6, జి ఎస్ బి వార్త : దివంగత నాయకులు మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు పోరాటాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి కావాలని పెద్దాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు అన్నారు. సామర్లకోట పట్టణంలో గురువారం గడియారం సెంటర్ వద్ద జక్కంపూడి రామ్మోహన్ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జక్కంపూడి రామ్మోహన్ రావు చిత్రపటానికి దొరబాబు, వైసిపి నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు నెక్కంటి సాయి ప్రసాద్, ఊబా జాన్ మోజెస్, పాగా సురేష్ కుమార్, ఆవాల లక్ష్మీ నారాయణ, ఇరుసుమళ్ళ సాయి, సేపేని రూప సురేష్, పాలికి కుసుమ చంటి బాబు, తలారి దొరబాబు, బొబ్బరాడ సత్తిబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలి

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి



అనపర్తి ఆగస్టు 6 ( జి ఎస్ బి వార్త ) డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త, డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్, విద్యా దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ అనపర్తిలో వైయస్ఆర్సీపీ శ్రేణులు గురువారం రీలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ డీఎస్సీ 2025 నిర్వహణలో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు అనపర్తి నియోజకవర్గం కేంద్రం అనపర్తిలో రీలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వహించినది మెగా డీఎస్సీ కాదని, అది నిరుద్యోగులను దగా చేసిన డీఎస్సీగా మారిందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి అనుకూలమైన వారికి ఉద్యోగాలు కట్టబెట్టడానికి వీలుగా జీవోలను సహితం మార్చారని ఆరోపించారు. గతంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా అత్యంత పారదర్శకంగా సుమారు 1,50,000 గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగాలను భర్తీ చేశారని, ఆ నాడు ఎలాంటి విమర్శలు రాలేదని గుర్తుచేశారు. కానీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన 16,347 ఉద్యోగాలలో కూడా తమ అనుకూల వర్గాలకే ప్రాధాన్యత ఇచ్చి నిరుద్యోగులను మోసం చేసిందని మండిపడ్డారు. కేంద్రంలో నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ కారణంతో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇక్కడ పేపర్ లీకేజీతో పాటు అక్రమంగా ఉద్యోగాలు కూడా కట్టబెట్టారని, కాబట్టి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. డీఎస్సీ అక్రమాలపై వెంటనే సీబీఐ విచారణ జరిపించాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన, విద్యా దీవెన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, అలాగే నిరుద్యోగ భృతిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడం వల్ల సర్టిఫికెట్లు పొందలేక, పరీక్షలు రాయలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయకపోయినా, సమస్యలను పరిష్కరించకపోయినా రాబోయే రోజుల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ అనపర్తి మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు న్యాయ విజ్ఞాన సదస్సు

### సత్వర న్యాయానికి రాజీ మార్గమే శ్రేయస్కరం.. న్యాయవాదులు

కాకినాడ సిటీ ఆగస్టు 6 జి ఎస్ బి వార్త : భారత అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మధ్యవర్తిత్వ వారోత్సవాల్లో భాగంగా, గురువారం ఇంద్రపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు, లోక్ అదాలత్, మీడియేషన్ అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీని ఘనంగా నిర్వహించారు. కాకినాడ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మండల న్యాయ సేవా అధికార సంస్థల ఆధ్వర్యంలో, మూడవ జిల్లా జడ్జి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు సునీల్ కాంత్ కుమార్, ఏసుబాబు, వసంత కుమారిలు మాట్లాడుతూ... కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా సుప్రీం కోర్టు, నల్సా , రాష్ట్ర మరియు మండల లీగల్ సర్వీసెస్ అథారిటీల ఆదేశాలతో ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని తెలిపారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగకుండా, ఇరు పక్షాల వారిని ఒకే వేదికపైకి తెచ్చి శిక్షణ పొందిన మీడియేటర్ల ద్వారా సంప్రదింపులు జరుపుతారని వివరించారు. ఇరువర్గాలు సమ్మతించి ఒప్పందానికి వస్తే, ఆ సమాచారాన్ని న్యాయమూర్తికి నివేదించి కేసును సామరస్యంగా ముగిస్తారని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని వివాదాలను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ నాయకులకు, ప్రముఖులకు, గ్రామ పెద్దలకు, సహకరించిన గ్రామ పంచాయతీ వర్గానికి మరియు మీడియా మిత్రులకు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సదస్సులో పంచాయతీ కార్యదర్శి జగదీష్, గ్రామ పెద్దలు నెహ్రూ, విశ్వేశ్వరరావు, ప్రకాష్ రావు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.




Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## హీరోయిన్ కి రిపోర్టర్ అలాంటి ప్రశ్న.. సోషల్ మీడియాలో ట్రోల్స్!



సెలబ్రిటీలు పబ్లిక్ కాబట్టి ఎప్పటికప్పుడు వారికి సంబంధించిన ప్రతి విషయాన్ని అభిమానులు, నెటిజన్లు, మీడియా గమనిస్తూ ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. అందుకే సెలబ్రిటీలు పబ్లిక్ లోకి రావాలి అంటే చాలా జాగ్రత్త పడుతూ ఉంటారు. ముఖ్యంగా వేసుకునే డ్రెస్ మొదలుకొని ప్రవర్తించే తీరు వరకు ప్రతి విషయంలో కూడా జాగ్రత్త తప్పనిసరి. లేదంటే సోషల్ మీడియాలో ట్రోల్స్ ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే ఒక్కొక్కసారి సెలబ్రిటీలు అనుకోకుండా చేసే పనులకి కూడా ఇబ్బందులు ఎదుర్కొనే సందర్భాలు ఎక్కువగానే ఉంటున్నాయి. ఈ క్రమంలోనే ఒక హీరోయిన్ ఇటీవల ఒక ఈవెంట్ కి కాషాయ రంగు దుస్తుల్లో కనిపించి అందరిని ఆకట్టుకుంది. కానీ ఒక రిపోర్టర్ అడిగిన ప్రశ్న ఆమెను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేసింది. అంతేకాదు సదరు రిపోర్టర్ పై సోషల్ మీడియాలో ట్రోల్స్ వెల్లువెత్తుతున్నాయి. కాషాయ రంగు దుస్తుల్లో హీరోయిన్.. అసలు విషయంలోకి వెళ్తే... మలయాళ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్ ను రిపోర్టర్ అడిగిన ప్రశ్న సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఆమె ఒక ఈవెంట్ కి కాషాయ రంగు ధరించి హాజరయ్యింది. అయితే అదే ఈవెంట్ కి వచ్చిన ఒక రిపోర్టర్.. కాషాయ రంగు డ్రెస్ ఎందుకు వేసుకున్నారు ? ప్రత్యేకంగా ఏదైనా కారణం ఉందా? అంటూ రిపోర్టర్ ప్రశ్నించారు. దానికి ప్రియా కాస్త ఇబ్బందిగా ఫీల్ అయ్యారు. రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో.. సదరు రిపోర్టర్ పై నెటిజన్స్ ట్రోల్స్ చేస్తున్నారు. రిపోర్టర్ పై నెటిజన్స్ ట్రోల్స్.. సదరు రిపోర్టర్ అడిగిన ప్రశ్న చాలా వింతగా ఉంది అంటూ రిపోర్టర్ పై మండిపడుతున్నారు. కేరళలో కాషాయం ధరిస్తే కారణం చెప్పాలా? కనీసం నచ్చిన రంగు డ్రెస్ వేసుకునే స్వేచ్ఛ కూడా లేదా ?అని కొంతమంది నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. మరికొంతమంది ఈ మధ్యకాలంలో కలర్స్ కి కూడా ప్రత్యేక సందర్భాలు ఉన్నాయి కదా అందుకే ఆయన క్యాజువల్ గా అడిగి ఉండవచ్చు అంటూ పలువురు సమర్థిస్తున్నారు. ఏది ఏమైనా రిపోర్టర్ అడిగిన ప్రశ్న కారణంగా ప్రియా ప్రకాష్ వారియర్ మళ్ళీ వార్తల్లో నిలిచారు. ఒక్క కన్నుగీటుతో దేశవ్యాప్తంగా గుర్తింపు సొంతం చేసుకున్న ప్రియా ప్రకాష్ వారియర్ భాషతో సంబంధం లేకుండా పలు భాషా చిత్రాలలో అవకాశాలు అందుకుంటూ బిజీగా మారిపోయింది. అందం, అభినయంతో గ్లామర్ డోస్ పెంచేసి కుర్ర కారును తన వశం చేసుకున్న ఈ చిన్నది టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అంటూ స్టార్ హీరోల సినిమాలలో అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతోంది. ప్రియా ప్రకాష్ వారియర్ తెలుగు చిత్రాలు.. సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ప్రియా ప్రకాష్ వారియర్ ఆ తర్వాత ఇష్క్ సినిమాలో అనసూయ పాత్ర పోషించి అందరిని ఆకట్టుకున్నారు. పవన్ కళ్యాణ్, సాయి ధరంతేజ్ కాంబినేషన్లో వచ్చిన బ్రో సినిమాతో మరోసారి ఆడియన్స్ ను ఆకట్టుకున్న. ప్రియా ప్రకాష్ వారియర్ ప్రస్తుతం కన్నడ, హిందీ చిత్రాలలో నటిస్తూ బిజీగా మారింది.

## భర్త కంటే భార్య ఎక్కువ సంపాదన: టాప్ -10 స్టార్ కపుల్స్ వీళ్లే



సినిమా పరిశ్రమలో ఒకే రంగంలో ఉన్న నటీనటులు ప్రేమించి పెళ్లి చేసుకున్నప్పుడు.. వారి మధ్య ఆర్థిక వ్యత్యాసాలు తరచూ చర్చనీయాంశమవుతుంటాయి. పెళ్లి సమయంలో లేదా కెరీర్‌లో కొన్ని దశల్లో భర్త కంటే భార్యకే ఎక్కువ పారితోషికం.. భారీ క్రేజ్ ఉండే పరిస్థితులు ఎదురవుతుంటాయి. అగ్ర కథానాయికగా భారీ రెమ్యునరేషన్ తీసుకుంటున్న భార్య పక్కన... తన ఉనికిని చాటుకోవడానికి భర్త ఇంకా ప్రయత్నిస్తున్నప్పుడు ఈ వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ పారితోషికాల వ్యత్యాసం కేవలం బ్యాంక్ ఖాతాలకే పరిమితం కాకుండా.. వారి వ్యక్తిగత జీవితాలు..ఈగోలపై ప్రభావం చూపే ప్రమాదం ఉంటుంది. సమాజం – మీడియా చూపే విపరీతమైన దృష్టి వల్ల భర్తలో ఆత్మన్యూనతా భావం కలగడం సహజమే. అయితే నిజమైన ప్రేమ – అవగాహన ఉన్న చోట ఈ ఆర్థిక వ్యత్యాసాలు దంపతుల మధ్య దూరాన్ని పెంచలేవు. భార్య విజయాలను తన సొంత విజయాలుగా భావించి సంతోషపడే మనస్తత్వం ఉన్న భర్త లభించినప్పుడు ఆ బంధం ఎంతో ఆదర్శవంతంగా మారుతుంది. కోలీవుడ్ నటుడు సూర్య, జ్యోతికల జంట దీనికి చక్కటి ఉదాహరణ. పెళ్లికి ముందు... ప్రేమించుకునే సమయంలో (2006) సూర్య కంటే జ్యోతిక సంపాదన మూడు రెట్లు ఎక్కువగా ఉండేది. తదనంతర కాలంలో సూర్య పాన్–ఇండియా స్టార్‌గా ఎదిగారు. దీనిపై జ్యోతిక ఇటీవల స్పందిస్తూ... అప్పట్లో తన సంపాదన సూర్య కంటే 3 రెట్లు ఎక్కువగా ఉండేదని... ఇప్పుడు ఆయన సంపాదన తన కంటే 30 రెట్లు ఎక్కువ అని నవ్వుతూ చెప్పారు. అయితే ఎంత ఆర్థిక వ్యత్యాసం ఉన్నా...భార్యాభర్తలిద్దరూ సమానమనే భావన సూర్యలో ఎప్పుడూ మారలేదని ఆమె కొనియాడారు. బాలీవుడ్‌లో దీపికా పదుకొణె – రణ్‌వీర్ సింగ్ జంటలో కూడా ఇలాంటి ఆసక్తికరమైన వాతావరణం కనిపిస్తుంది. –పద్మావత్– వంటి చిత్రాలలో నటించినప్పుడు రణ్‌వీర్ సింగ్ కంటే దీపికాకే అత్యధిక పారితోషికం లభించింది. భార్య సాధించిన ఈ ఘనతను రణ్‌వీర్ ఎప్పుడూ బహిరంగంగా కొనియాడుతూ.. ఆమె విజయాలను వేడుకగా సెలబ్రేట్ చేస్తారు రణవీర్. ఇక తమిళంలో నయనతార – విఘ్నేష్ శివన్ జంటలో లేడీ సూపర్‌స్టార్‌గా నయనతారే అత్యధిక పారితోషికం అందుకుంటున్నారు. బాలీవుడ్‌లో వెటరన్ జంట అమితాబ్ బచ్చన్, జయా బాధురిల వివాహం జరిగే సమయానికి జయా బాధురి అగ్ర కథానాయికగా భారీ పారితోషికం తీసుకుంటుండగా, అమితాబ్ ఇంకా –యాంగ్రీ యంగ్ మ్యాన్–గా స్థిరపడే క్రమంలోనే ఉన్నారు. అలాగే 90లలో అమృత సింగ్ ప్రముఖ హీరోయిన్‌గా వెలుగుతున్న సమయంలో సైఫ్ అలీ ఖాన్ తన కెరీర్ ప్రారంభ దశలోనే ఉన్నారు. ఇక టాలీవుడ్‌లో నటిగా, దర్శకురాలిగా విజయనిర్మల అత్యంత విజయవంతమైన స్టార్ హోదాలో ఉన్నప్పుడు అప్పుడప్పుడే ఎదుగుతున్న కృష్ణ గారితో కలిసి ప్రయాణించగా... సమంత – నాగచైతన్యల వివాహ సమయంలో సమంత పాన్–ఇండియా స్థాయిలో అత్యధిక రెమ్యునరేషన్ పొందే అగ్ర కథానాయికగా రాణించారు. ఇతర దక్షిణాది పరిశ్రమలైన మాలీవుడ్, శాండల్‌వుడ్‌లలోనూ ఇటువంటి ఆసక్తికరమైన సమీకరణాలు కనిపిస్తాయి. మలయాళంలో 90ల కాలంలోనే మంజు వారియర్ నెంబర్ వన్ నటిగా అత్యధిక పారితోషికం అందుకోగా, ఫహద్ ఫాజిల్‌తో వివాహ సమయానికి నజ్రియా నజీమ్‌కు తమిళ, మలయాళ భాషల్లో విపరీతమైన క్రేజ్ – భారీ రెమ్యునరేషన్ ఉండేది. మరోవైపు శాండల్‌వుడ్‌లో –కేజీఎఫ్– చిత్రానికి ముందే కన్నడ సినిమాలు, సీరియళ్ల ద్వారా రాధికా పండిట్ భారీ క్రేజ్‌తో పాటు అధిక పారితోషికం సాధించగా.. ఉపేంద్రను పెళ్లాడే సమయానికి ప్రియాంక ఉపేంద్ర బెంగాలీ, హిందీ, తమిళ చిత్రాలలో నటిస్తూ మంచి పారితోషికం పొందే స్టార్‌గా ఉన్నారు. భర్తల కంటే వీరంతా అధికంగా సంపాదించేవారు. సినీ రంగంలో పారితోషికాలు.. స్టార్ హోదాలు తాత్కాలికమైనవని గ్రహించడమే అసలైన విజయం. కాలక్రమేణా మార్కెట్ సమీకరణాలు మారినా... ఒకరినొకరు గౌరవించుకుంటూ... ఒకరి ఎదుగుదలలో మరొకరు భాగస్వాములైనప్పుడే వెండితెరపైనే కాక నిజ జీవితంలోనూ ఆ జంటలు చిరకాలం నిలిచిపోతాయి.

## ఏఐ మిస్ యూజ్

డిజిటల్ వరల్డ్ లో ఇప్పుడు ఒకరి ఫోటోలు, ముఖాలు మార్చేసి ఫేక్ వీడియోలు చేయడం ఒక పెద్ద తలనొప్పిగా మారింది. రీసెంట్ గా కొంతమంది నటీనటులు తమ ఇమేజ్ పాడవ్వకుండా ఉండటానికి కోర్టుల వరకు వెళ్లారు. అయితే లీగల్ గా ఆర్డర్లు తెచ్చుకోవడం వల్ల ఈ ప్రాబ్లమ్ నిజంగా సాల్వ్ అవుతుందా అంటే చాలామందిలో ఒక కొన్ని సందేహాలు వస్తున్నాయి. అసలు ఇక్కడ మెయిన్ పాయింట్ ఏంటంటే, ఏఐ టూల్స్ తయారు చేసిన కంపెనీలదే అసలు తప్పు అనేలా కామెంట్స్ వస్తున్నాయి. పర్ఫెక్ట్ గా సాఫ్ట్ వేర్ డిజైన్ చేయకుండా ఇష్టం ఉన్నట్టుగా వాడేలా మార్కెట్ లోకి వదిలేశారు. ఆయుధం చేతిలో ఇచ్చేసి దాన్ని క్రైమ్స్ కి వాడొద్దు అంటే వినే రోజులు కావు ఇవి. ఆయా కంపెనీలు తమ లాభాల కోసం సెక్యూరిటీని పక్కన పడేయడమే ఈ పరిస్థితికి కారణం. దీనికి తోడు సోషల్ మీడియా కంపెనీలకు కూడా ఈ ఫేక్ కంటెంట్ వల్ల లాభమే జరుగుతోంది. ఏదైనా కాంట్రవర్సీ ఉన్న వీడియో బయటకు వస్తే చాలు జనాలు విపరీతంగా చూస్తారు, షేర్లు చేస్తారు. దీనివల్ల ఆ సైట్లకు వ్యూస్ పెరిగి బాగా డబ్బులు వస్తాయి. అందుకే ఇలాంటి ఫేక్ పోస్టులను వెంటనే పసిగట్టి డిలీట్ చేసే గట్టి సిస్టమ్ ని వాళ్ళు సెట్ చేయాల్సిన అవసరం ఉంది. ఇక కోర్టులు ఆర్డర్లు ఇచ్చినా ఇంటర్నెట్ లో దాన్ని ఆపడం చాలా కష్టం. ఒక చోట ఆ వీడియో తీసేస్తే, ఇంకో పది వేరే అకౌంట్ల నుంచి మళ్ళీ అప్లోడ్ అవుతుంది. పైగా వేరే దేశాల నుంచి నడిచే సైట్లను మన దేశపు రూల్స్ ఏమీ చేయలేవు. అందుకే లీగల్ గా ఆర్డర్లు తెచ్చుకున్నా సరే, ఆ వీడియోలు మళ్ళీ మళ్ళీ బయటకు వస్తూనే ఉంటాయి. ఈ సెలబ్రిటీల దగ్గర డబ్బులు, పీఆర్ టీమ్స్ ఉంటాయి కాబట్టి లాయర్లను పెట్టి కేసులు వేసుకోగలరు. కానీ రేపు పొద్దున ఒక నార్మల్ లైఫ్ లీడ్ చేసే అమ్మాయి ఫోటోలను ఇలా మార్చేస్తే ఆమె పరిస్థితి ఏంటి? ఆమె కోర్టులకు తిరిగేంత ఖర్చు భరించలేదు. అలాంటప్పుడు సామాన్యుల ప్రైవసీకి అసలు రక్షణే లేకుండా పోతుంది. కాబట్టి కేవలం కోర్టు తీర్పుల మీద ఆధారపడితే ఈ సమస్య తీరదు. ఏఐ టూల్స్ క్రియేట్ చేసేటప్పుడే ప్రైవసీ విషయంలో బలమైన కొత్త కోడింగ్ తీసుకురావాలి. టెక్నాలజీతో వచ్చిన ఈ తిప్పలను మళ్ళీ సేఫ్టీ టెక్నాలజీతోనే



ఆపాలి తప్ప, కేవలం కోర్టు కేసులతో ఈ ఫేక్ వీడియోల గొడవ ముగిసిపోదు. ఇక సెలబ్రిటీలు అయితే ఎప్పటి లేని కోట్ల వరకు తరచుగా వెళుతున్నారు. మరి భవిష్యత్తులో ఏఐ డీప్ ఫేక్ గొడవలు ఏ స్థాయికి వెళతాయో చూడాలి.









GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Assam Flood Crisis Deepens; Toll Reaches 95, 1.6 Lakh Affected



Guwahati: The flood situation in Assam deteriorated on Wednesday with the toll in this year's deluge rising to 95 with six more deaths, and the number of affected increasing to 1.6 lakh across 14 districts, an official bulletin said.According to the Assam State Disaster Management Authority (ASDMA) bulletin issued this evening, six persons have lost their lives in the deluge in the last 24 hours. Two persons each drowned in floodwaters in Sivasagar and Biswanath districts, while one each died in Golaghat and Morigaon, it added.

With these fatalities, the total number of deaths in this year's floods has increased to 95. According to the authority's daily flood report, more than 1,60,600 people remained affected in Biswanath, Charaideo, Darrang, Dhemaji, Golaghat, Jorhat, Kamrup Metropolitan, Karbi Anglong, Lakhimpur, Nagaon, Sivasagar, Sonitpur, Tinsukia and Udalguri districts. Sivasagar was the worst-hit with over 57,000 people affected, followed by Golaghat (34,000) and Jorhat (25,000). The flood situation has worsened since Tuesday, when more than 1.22 lakh people were affected across five districts. The ASDMA said the administration has been operating 105 relief camps and relief distribution centres in six districts, taking care of 44,523 affected people at present. The authority has distributed 528.44 quintals of rice, 126.72 quintals of dal, 73.21 quintals of salt and 2,519.64 litres of mustard oil among the flood victims of the state during the last 24 hours.At present, 563 villages are under water and 16,951.76 hectares of crop areas have been damaged across Assam, the ASDMA said. Embankments, roads, bridges and other infrastructure have been damaged by floodwaters in different districts of the state. At present, Dhansiri was flowing above the danger level at Numaligarh. On account of widespread flooding, 35,025 domestic animals and poultry have been affected across the state, while 8,529 more washed away.

## Russian Barrage in Kyiv Region Kills 17 as Air Defenses Fall Short



KYIV: Russian attacks on Kyiv and its surrounding region killed 17 people and wounded dozens, President Volodymyr Zelenskyy said Wednesday, as Ukraine's depleted air defenses failed to stop any of Moscow's incoming missiles overnight. The barrage, which lasted about two hours, was the latest in a series of large-scale Russian missile strikes that have become almost routine this summer. Moscow is exploiting Ukraine's critical shortage of interceptors for the U.S.-made Patriot systems, the sole air defense weapon in its arsenal able to shoot down ballistic missiles.

Zelenskyy has pleaded with other countries, especially the U.S., to send more of the ammunition made scarcer by the Iran war. Failing that, he wants to make Patriot ammunition in Ukraine or win permission from Elon Musk to use his Starlink satellite communications system to guide strikes inside Russia that can hit its missile launchers. It's unclear how many interceptors Ukraine has left. Zelenskyy said after a Russian attack Friday night that air defenses shot down only one ballistic missile "solely because there are no missiles for the Patriots." Supplies of defensive missiles for Ukraine in the first half of this year fell to one-third of the 2025 level, Zelenskyy said. "Ballistic interceptors are what could have saved the lives of those killed today," Zelenskyy said Wednesday on social media. "It is very important for our partners to understand that delays in supplying them, or a reluctance to hand over anti-ballistic systems, lead directly to such horrific casualties and destruction." The targets hit in the barrage included a brewery, a warehouse for construction material, and a mail sorting office that had nothing to do with the war, Zelenskyy said. But Russia's Defense Ministry said the businesses had military ties.

Thursday was set as an official day of mourning for the 17 people killed, said Tymur Tkachenko, head of Kyiv's regional military administration. In addition to the dead, at least 44 people were injured. Ukraine retaliates with long-range drones With U.S.-led peace efforts apparently stalled , Ukraine has stepped up its deep strikes on key Russian targets such as oil refineries to try to compel Russian President Vladimir Putin to negotiate. Zelenskyy has accepted an unconditional ceasefire demanded by U.S. President Donald Trump but Putin has refused.

In its latest attack on facilities for Russia's biggest online retailer Wildberries, Ukrainian drones hit a warehouse in the Tula region south of Moscow, the company and the region's governor said. Ukraine has struck over a dozen Wildberries facilities in under three weeks, saying the company provides goods that can be used by the military. Kyiv is also keen to unsettle the Russian public with high-profile attacks. The Russian Defense Ministry said its forces downed 475 Ukrainian drones overnight over 16 Russian regions, as well as in illegally annexed Crimea and the waters of the Sea of Azov and the Black Sea. Russia says it struck war-related targets Russia fired 24 ballistic missiles, four other missiles identified as either hypersonic Zircon or supersonic Onik cruise missiles, and 115 drones, many of them jet-powered and harder to stop due to their speed, Ukrainian authorities said. The Russian Defense Ministry said it struck transport, logistics and distribution centers involved in war-related activity, four of which were in Kyiv. "The enemy is attacking everything indiscriminately — retail warehouses, food storage facilities, logistics hubs, enterprises, building materials warehouses," Zelenskyy adviser Serhii Beskrestnov, said on Facebook. It was not immediately possible to independently reconcile the different Russian and Ukrainian accounts of the military value of the targets. Kyiv warehouse worker Mykhailo Hukov said an air raid warning that included a ballistic missile threat sounded just after midnight. "So everyone started running," he told The Associated Press. "I turned everyone around so they wouldn't go back inside for their backpacks." In an underground shelter minutes later, they heard "very loud explosions." Ukraine's largest private postal operator, Nova Poshta, said a Russian cluster munition destroyed one of its sorting centers in Kyiv. The Russian Defense Ministry said the center was "storing and distributing dual-use goods, including those used in the production of long- and medium-range uncrewed aerial vehicles, as well as robotic systems and electronic warfare systems." It claimed that two other logistics centers in the Kyiv region stored drones or components for drones. Separately, Russia said its forces hit three bulk carriers on the Black Sea south of Odesa that it claimed were transporting Ukrainian weapons and military equipment. Ukrainian officials didn't comment on that claim. Truck drivers make a narrow escape Ivan Braga, a 46-year-old truck driver from Moldova who was in Kyiv during the attack, said he and a colleague ran from their vehicle when it was struck by shrapnel in a blast wave. "We didn't even have time to grab our documents or anything else," Braga told AP. "I couldn't believe it. I'd already been in Kyiv and had heard explosions before, but nothing like today." One of the companies that came under heavy fire was Epicentr, one of Ukraine's largest retail and construction chains. It said in a statement on Facebook that "in minutes, Russian missiles destroyed what the company had built over decades." One employee was killed and three others were wounded. According to the Russian Defense Ministry, the Epicenter logistics center handled order processing, sorting, storing, and delivery of dual-use goods and components for drone production. Russian drone factory chief badly hurt in a car blast The director of a factory that makes drones for the Russian military was seriously injured when his car exploded in the Ural Mountains city of Yekaterinburg, news reports said Wednesday. Vladimir Tkachuk was hospitalized after the explosion late Tuesday just outside the city 1,400 kilometers (about 870 miles) east of Moscow, the state Tass and RIA Novosti agencies said. His factory, Uraldronzavod, manufactured the Upyr, a cheap and simple drone that was popular with troops for the protection it offers against jamming. Russian officials made no comment, but authorities previously have blamed Ukraine for a string of bombings and other attacks targeting military officials.

## Police Recover 110 Lost, Stolen Mobile Phones In Koraput District




As Preferred Source Bhubaneswar: In a major relief for mobile phone users, Odisha Police recovered 110 lost and stolen mobile phones during a month-long special drive in Koraput district and returned them to their rightful owners on Wednesday. The special operation was carried out by four police stations under the Jeypore Sub-Division following complaints lodged by victims regarding missing and stolen mobile phones. Through sustained investigation and technical tracking, police traced the devices from different locations and recovered them before handing them back to their owners.

According to police officials, Jeypore Police Station recovered the highest number of devices, accounting for 50 mobile phones, while Borigumma Police Station recovered 25. The remaining 35 mobile phones were recovered by the other police stations under the Jeypore Sub-Division. Jeypore Sub-Divisional Police Officer (SDPO) Archita Mittal said the recoveries were made with the help of the Central Equipment Identity Register (CEIR) portal, a centralised platform developed to trace and block lost or stolen mobile phones.

"Whenever a person's mobile phone is lost or stolen, they can register the complaint on the CEIR portal by providing the required details. If a new SIM card is activated in the stolen handset, the system generates an alert, enabling us to trace the device. Using this technology, we successfully tracked and recovered the mobile phones before returning them to their rightful owners," she said. Police urged citizens to promptly report lost or stolen mobile phones through the CEIR portal, noting that timely registration significantly improves the chances of recovery. The owners of the recovered mobile phones expressed gratitude to the police for their efforts, saying they were delighted to get their devices back after losing hope of recovering them.

## Oppn to Step Up Protest Over Ram Mandir Row, Student Crackdown




New Delhi: The Opposition will continue its protest and intensify its attack on the Centre in Parliament on Thursday over its demands regarding the alleged Ram Mandir donation embezzlement case and the police action against students during the July 20 protest at Jantar Mantar. Opposition parties have been protesting over both issues since the beginning of the Monsoon session. The Ram Mandir controversy relates to allegations of financial embezzlement involving donation funds, while the Opposition has also sought accountability over the police action during the student protest. Congress MP Manickam Tagore submitted an adjournment motion notice in the Lok Sabha, seeking suspension of the day's business to discuss the police response to the student protest. He also demanded a statement from Union Home Minister Amit Shah on the incident. In his notice to the Lok Sabha Secretary-General, Tagore said the issue was of "definite and urgent public importance" and required an immediate discussion.

He alleged that lathi charges, pellet guns, tear gas and water cannons were used against protesting students, including women, resulting in injuries and raising serious public concern. The Congress MP sought clarification on who authorised the police action, whether it complied with legal procedures and constitutional safeguards, and under what circumstances crowd-control measures were used. The notice also sought details on the number of students, including women, who were injured, detained or arrested, and asked whether complaints of police misconduct or excessive force had been received and acted upon.

Tagore further demanded an independent, impartial and time-bound judicial inquiry into the incident. He also sought details of FIRs registered against students, the charges invoked and the reasons for initiating criminal proceedings. He urged the government to withdraw all FIRs against students and assure Parliament that peaceful protests and democratic dissent would not be met with police action or criminal prosecution.

he Congress MP also asked whether the government planned to engage with students through dialogue instead of coercive measures. Tagore further sought a statement from Prime Minister Narendra Modi expressing regret and apologising to students if any inquiry established that excessive or unjustified force had been used against peaceful protesters. He said the incident raised serious concerns about constitutional rights, including freedom of speech, peaceful assembly, protection of civil liberties and public confidence in law enforcement, and urged an immediate discussion in Parliament.

వార్త



# కమ్యూనిటీ పారామెడిక్స్ కు ఊపిరితిత్తుల వ్యాధులపై అవగాహన




కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) కాకినాడ జిల్లా, కాకినాడ యూనిట్ ఆధ్వర్యంలో కాకినాడ మండల అధ్యక్షులు సీహెచ్ ఏడుకొండలు అధ్యక్షతన గురువారం కోకనాడ కాస్మోపాలిటిన్ క్లబ్ హాల్ నందు వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ప్రముఖ ఊపిరితిత్తుల, షుగర్,క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ బి కృష్ణపృధ్వి ముఖ్య అతిధిగా విచ్చేసి ఊపిరితిత్తుల వ్యాధులు సీఓపీడీ, ఆస్మా బ్రాంకైటీస్, న్యుమోనియా, క్షయ ల గురించి వివరించారు.ఈ వ్యాధుల లక్షణాలను ఎలా గుర్తించాలో, ఏ విధమైన ప్రాధమిక వైద్యం అందించాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు,జిల్లా అధ్యక్షులు జేవీవీ సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి ఎమ్డీ తానీషా,జిల్లా కోశాధికారి కె శ్రీనివాసరావు,కాకినాడ కార్యదర్శి ఎంవీ రవికుమార్,కోశాధికారి ఎస్వీ రామారావు, చిక్కాల శ్రీనివాస్, షరీఫ్, వినాయక కుమార్,మామిడి సూరిబాబు, ప్రసాద్, బాబ్జి, మధు,సూర్య,ప్రకాష్,ఏవీ రమణ,కుమార్ యాదవ్,సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం శరవేగంగా సాగుతుంది.. దాసరి సీతారామకృష్ణ



గోకవరం, ఆగస్టు 6: జి ఎస్ బి వార్త : కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా చేపట్టిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం గోకవరం మండలంలో అన్ని గ్రామాల్లో వేగంగా కొనసాగుతోంది. అని గోకవరం మండలం టిడిపి సీనియర్ నేత దాసరి సీతారామకృష్ణ అన్నారు. జగ్గంపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఇచ్చిన సూచనలతో మండల సీనియర్ నాయకులు దాసరి సీతారామకృష్ణ పర్యవేక్షణలో గురువారం అచ్యుతాపురం, గుమ్మల్లదొడ్డి, మల్లవరం గ్రామాల్లో ఇంటింటి తెలుగుదేశం పర్యటన చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి రెండు సంవత్సరాలలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల వివరాలను కరపత్రాల ద్వారా వివరించారు. ప్రజల వద్ద ఉన్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో రాష్ట్రంలో, నియోజకవర్గంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి. నూతన పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, హౌసింగ్ రుణాలు, పెండింగ్ హామీల అమలుకు చర్యలు తీసుకుంటున్నాము. గతంలో రాష్ట్రం ఎదుర్కొన్న ఇబ్బందుల నుంచి చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెట్టింది. పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో గోకవరం మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, క్లస్టర్ ఇన్చార్జి పురంశెట్టి శివాజీ, పిట్ట అరుణ్, కొత్తపల్లి సత్యనారాయణ, గుమ్మల దొడ్డి ఎంపీటీసీ కోటసత్యవతి, ఈది అశోక్, మల్లవరం మాజీ సర్పంచ్ విడుదల అర్జున్ రావు, మల్లవరం ఎంపీటీసీ మరిచే అప్పారావు, సత్యం రాజా స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సక్రమ సర్వే ద్వారా భూముల క్రమబద్ధీకరణ

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు – 6 : ప్రజలు భూములను సక్రమ సర్వే ద్వారా క్రమబద్ధీకరించుకోవాలని శంఖవరం ఎమ్మార్వో సూరిబాబు సూచించారు. వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు గురువారం అన్నవరం గ్రామ సచివాలయంలో శంఖవరం మండలం ఎమ్మార్వో ఆధ్వర్యంలో సర్వేపై ప్రజల నుండి వినతులు స్వీకరించారు. భూముల గుర్తింపు పై లోటు పాట్లు ఉంటే సర్వే ద్వారా సరిచేసుకోవాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో వివిధ సమస్యల మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తామన్నారు. సమావేశంలో పాల్గొన్న కూటమి ప్రభుత్వ నాయకులు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అహర్నిశలు కృషి చేస్తున్నారని, లోపాలున్న చోట్ల రీసర్వేలు చేసి భూములను ఆయా యజమానులకు అప్పగించాలని, అధికారులను ఎమ్మెల్యే ఆదేశించడం జరిగిందన్నారు. ఏమైనా సమస్యలుంటే తమకు తెలియజేయాలని, వాటిని అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని, నేరుగా ప్రజల వద్దకే వెళ్ళి సమస్యలు తెలుసుకుని, తక్షణమే పరిష్కారిస్తున్నామని, గతంలో మాదిరి అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగే కాలం పోయిందని,కూటమి ప్రభుత్వ రాకతో బడుగు, బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నింపామన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మెరపల నరసయ్య,మడ్డు వీరబాబు,పలివెల సతీష్, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లి పాలే శిశువుకు తొలి టీకా.. ఆరోగ్యకరమైన భావితరాలకు పునాది




అనపర్తి ఆగస్టు 6 ( జి ఎస్ బి వార్త ) తల్లిపాలు శిశువుకు తొలి టీకా మాదిరిగా పనిచేస్తాయని, అదే ఆరోగ్యకరమైన భావితరాలకు పునాది వంటిదని కూటమి నాయకుడు సత్తి దేవానంద రెడ్డి (బాబా ) అన్నారు. మండలంలోని పొలమూరులో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం -- గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వ పౌష్టికాహార కిట్ల పంపిణీ జరిగింది.ప్రపంచ తల్లిపాల వారోత్సవాల (ఆగస్టు 1--7) సందర్భంగా గురువారం రామవరం సెక్టార్ పరిధిలోని పొలమూరు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహార కిట్లను కూటమి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవానందరెడ్డి (బాబా) మాట్లాడుతూ, గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికల పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం నాణ్యమైన పౌష్టికాహారాన్ని ఉచితంగా అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందించే ఆహార పదార్థాల నాణ్యతపై ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా ప్రతి ఒక్కరూ వాటిని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. గర్భధారణ సమయంలో సమతుల్య ఆహారం తీసుకోవడం, ఐరన్, కాల్షియం మాత్రలను వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా వాడడం, నెలనెలా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, అవసరమైన టీకాలు తీసుకోవడం ద్వారా తల్లి--శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. గర్భిణులు మానసిక ప్రశాంతత, పరిశుభ్రత, తగిన విశ్రాంతి, తేలికపాటి వ్యాయామంపై దృష్టి సారించాలని, ముఖ్యంగా సెల్ ఫోన్ కి బయట దొరికే జంక్ ఫుడ్ కి దూరంగా ఉండాలని శిశువు జననం తర్వాత మొదటి ఆరు నెలలు తల్లిపాలతో పాటు ఇతర ఆహారం ఇవ్వకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నాయకత్వంలో ఆరోగ్యవంతమైన భావితరాల నిర్మాణానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ తల్లి--శిశు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని సత్తి దేవానందరెడ్డి పేర్కొన్నారు. అనంతరం అనపర్తి--బిక్కవోలు మండలాల ది పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు, కూటమి నాయకుడు వాసంశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ, శిశువు జన్మించిన గంటలోపే ముర్రుపాలు అందించడం అత్యంత అవసరమని తెలిపారు. ముర్రుపాల ద్వారా శిశువుకు సహజ రోగనిరోధక శక్తి పెరిగి అనేక అంటువ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని చెప్పారు. ప్రతి తల్లి కనీసం ఆరు నెలల పాటు బిడ్డకు పూర్తిగా తల్లిపాలే అందించాలని సూచించారు. తల్లిపాలు ఇచ్చే మహిళల్లో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ సంబంధిత కొన్ని వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని వివరించారు. కార్యక్రమంలో జిల్లా సాంస్కృతి విభాగ అధ్యక్షులు సత్తిదేవదానందరెడ్డి, పొలమూరు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు ద్వారంపూడి ఈశ్వరరెడ్డి,అనపర్తి బిక్కవోలు మండలాల ది పి ఎం పి అసోసియన్ అధ్యక్షుడు వాసంశెట్టి నాగేశ్వరరావు ద్వారంపూడి బుల్లిరెడ్డి, హెచ్‌వీ లక్ష్మీ, ఎంపీహెచ్ఈఓ శ్రీనివాస్, చంటిబాబు, ఏఎన్ఎం నాగరాణి, మల్లేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్సీపీ నిరసన

## విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామాకు డిమాండ్



కాకినాడ సిటీ ఆగస్టు 6 జి ఎస్ బి వార్త : డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా పర్యవేక్షణలో, కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ యువజన, విద్యార్థి రంగాలు సంయుక్తంగా కాకినాడలోని పార్టీ కార్యాలయంలో గురువారం సామూహిక రిలే నిరాహార దీక్షలు చేపట్టాయి.?ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు రాగిరెడ్డి అరుణ్ కుమార్ మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షలు, నియామక ప్రక్రియలో తీవ్రస్థాయిలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. లక్షలాది మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తే, కేవలం కొన్ని పోస్టులకు మాత్రమే పారదర్శకత లేకుండా నియామక పత్రాలు అందజేశారని, దీనివల్ల అర్హులైన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో సచివాలయ ఉద్యోగాలను అత్యంత పారదర్శకంగా భర్తీ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, 'సూపర్ సిక్స్' హామీల అమలులో పూర్తిగా విఫలమైందని నాయకులు విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయకపోవడం, ఇంగ్లీష్ మీడియం బోధనపై సరిగ్గా దృష్టి సారించకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా ఫీజు రీయింబర్స్మెంట్ నిధుల విడుదలలో జరుగుతున్న ఆలస్యం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆర్థికంగా నలిగిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తొలి రోజు దీక్షను ద్వారంపూడి చారిటబుల్ ట్రస్ట్ అధినేత ద్వారంపూడి వీరభద్రారెడ్డి దీక్షాశిబిరానికి చేరుకుని, పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సిటీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పృథ్వి, సెక్రటరీ మల్ల కిషోర్, నగర అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న సాగర్, మహిళా నాయకురాలు రాగిరెడ్డి చంద్రకళ దీప్తి కుమార్ తో పాటు పలు విభాగాల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు ,వార్డు ఇన్‌చార్జులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐ. పోలవరంలో రిలే నిరాహార దీక్షలు

## నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి - పొన్నాడ వెంకట సతీష్ కుమార్




ఐ. పోలవరం ఆగస్ట్ 06 ( జియస్ బి వార్త) : రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు డీఎస్సీ అక్రమాలపై నిరసనగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ పోలవరం మండల కేంద్రంలో ముమ్మిడివరం నియోజకవర్గ కోఆర్డినేటర్ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ గురువారం రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు.డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. ఐ. పోలవరం మండల యువజన,విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో,మండల వై సి పి పార్టీ అధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతి రాజు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకట సతీష్ కుమార్ మాట్లాడుతూ,డీఎస్సీ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అక్రమాలపై ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టమైన సమాధానం ఇవ్వకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. సంవత్సరాల తరబడి కష్టపడి చదివి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేసి పిల్లలను చదివిస్తుంటే, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వారి ఆశలు ఆవిరవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మెరిట్ జాబితా,మార్కులు,ఎంపిక ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రజల ముందుంచి పారదర్శకతను నిరూపించాలని ప్రభుత్వాన్ని కోరారు. నిజాయితీగా పరీక్ష రాసిన అభ్యర్థులకు అన్యాయం జరిగిందనే అనుమానాలను వెంటనే నివృత్తి చేయాలని అన్నారు.విద్యా వ్యవస్థను ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని విమర్శించిన ఆయన, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిధులు అందక వేలాది మంది విద్యార్థులు చదువును కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికీ పాఠ్యపుస్తకాల పంపిణీ పూర్తికాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.అదేవిధంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రతిభకు బదులుగా రాజకీయ అనుకూలతకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల యువతలో తీవ్ర నిరాశ నెలకొందని విమర్శించారు. యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రభుత్వ విధానాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సందర్భంగా పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పితాని బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగ యువత అంతా ఏకమై ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసే వరకు ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేయాలని అన్నారు.యువత, విద్యార్థుల హక్కుల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ పోరాటం ఒక్కరోజుతో ముగిసేది కాదని, డీఎస్సీ అక్రమాలపై నిష్పక్షపాత విచారణ జరిగి బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని పార్టీ నాయకులు స్పష్టం చేశారు.రాష్ట్ర నాయకులు కోరుకొండ సత్యనారాయణ, జెడ్ పి టి సి సభ్యులు ముదునూరి సతీష్ రాజు, ఎంపీపీ మోర్త రాణి మిరియం జ్యోతి, దంతులూరి రాఘవరాజు, విత్తనాల శ్రీనివాసరావు, సుంకర నాగబాబు వడ్డీ గౌతమ్,కాదా గోవిందు,రేవు అప్పారావు సాధనాల బాబురావు పులప కూర కొండా మట్టా గగన వీరుడు,రేవు చిన ధనరాజు,పెయ్యాల చిట్టిబాబు,నల్లా నరసింహమూర్తి,కొర్లపాటి ప్రసాద్,పిన్నమరాజు బాబ్జి రాజు,దంగుడు బియ్యం వెంకటరామయ్య,మోర్త చిన్న పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వైసీపీ విభాగ కన్వీనర్ నాయకులు విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆర్‌డబ్ల్యూఎస్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు కు విజ్ఞప్తి



ఐ.పోలవరం ఆగస్ట్ 06 ( జియస్ బి వార్త) : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గ్రామీణ నీటి సరఫరా విభాగంలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ ఆర్‌డబ్ల్యూఎస్ అండ్ ఎస్ (సీపీడబ్ల్యూఎస్) కాంట్రాక్ట్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ జిల్లా శాఖ ప్రభుత్వాన్ని కోరింది. జిల్లాలో 32 స్కీమ్‌లలో సుమారు 250 మంది కార్మికులు పనిచేస్తున్నారని, వీరిలో పెండింగ్ వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, కనీస సౌకర్యాలు అందకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని సంఘం పేర్కొంది. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందించినప్పటికీ స్పందన లేకపోవడంతో ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు తెలిపింది. జిల్లా కలెక్టర్‌కు ఈ నెల 5వ తేదీన వినతిపత్రం సమర్పించనున్నట్లు, అలాగే ఆగస్టు 15 వరకు తమ డిమాండ్ల పరిష్కారానికి గడువు ఇస్తున్నట్లు సంఘం వెల్లడించింది. ఆలోపు సమస్యలు పరిష్కారం కాకపోతే ఆగస్టు 16 నుంచి స్కీమ్‌ల నిర్వహణను నిలిపివేసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించింది. ప్రస్తుతం కార్మికులకు నెలకు రూ.14,500 నుంచి రూ.15,500 వరకు మాత్రమే వేతనాలు అందుతున్నాయని, జీవన వ్యయాలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేసింది.

ప్రధాన డిమాండ్లు: కాంట్రాక్ట్ కార్మికులను తొలగించకుండా ఉద్యోగ భద్రత కల్పించాలి. పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ వంటి సంక్షేమ సౌకర్యాలను అమలు చేయాలి. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఉద్యోగులను డిజిటల్ సేవల పేరుతో ప్రైవేటీకరించకుండా ప్రభుత్వం ప్రత్యక్షంగా కొనసాగించాలి.

# స్వచ్ఛ కాకినాడే లక్ష్యం.. అదనపు కమిషనర్ కేటీ సుధాకర్

కాకినాడ సిటీ ఆగస్టు 6 జి ఎస్ బి వార్త : నగరాన్ని స్వచ్ఛంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. నగరంలో శానిటేషన్ పనులు సమర్థవంతంగా కొనసాగాలని, ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నగరంలోని చీడిలపొర డ్రైన్‌తో పాటు సామర్లకోట రోడ్డులో జరుగుతున్న శానిటేషన్ నిర్వహణ పనులను ఆకస్మికంగా పరిశీలించారు. డ్రైన్లలో మురుగు నిల్వ కాకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని, చెత్త సేకరణ, వ్యర్థాల తొలగింపు పనులను వేగవంతంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ మాట్లాడుతూ, కాకినాడను స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చెత్తను రోడ్డుపై వేయకుండా పారిశుధ్య కార్మికులకు మాత్రమే అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ నగర పరిశుభ్రతకు సహకరించాలని ఆయన సూచించారు. అనంతరం వివేకానంద పార్క్ సమీపంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించిన ఆయన అక్కడ అల్పాహారం చేస్తున్న లబ్ధిదారులతో మాట్లాడి అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్‌లో నిర్వహిస్తున్న రిజిస్టర్‌ను పరిశీలించి, ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రజలకు సక్రమంగా అందేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు.




# లయన్స్ ఆధ్వర్యంలో 550 మంది విద్యార్థులకు దంత పరీక్షలు...




సామర్లకోట, ఆగస్టు 6, జి ఎస్ బి వార్త : సామర్లకోట లయన్స్ క్లబ్ శ్రీ భీమేశ్వర ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 550 మంది విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థుకు దంత పరీక్షలు జరిపి అవసరమైన మందులను పంపిణీ చేశారు. అలాగే దంతాల జాగ్రత్తల పై వైద్యులు డా. గ్రంధి శ్రీలక్ష్మి, డా. చాగంటి వల్లీదేవి, డా. ఎం సుభాష్ రెడ్డి లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు అమలకంటి శ్రీనివాసరావు, ప్రోగ్రాం చైర్మన్ లయన్ నేదునూరు మురళి కృష్ణ, కార్యదర్శి బడుగు సీతారామరాజు, కోశాధికారి యేలేటి రమేష్ ముఖ్య అతిధి ఈదల ఈశ్వర్ కుమార్, నాయకులు చిత్తూలూరి వీరాజు, కర్రి ఆదినారాయణ రెడ్డి, మార్తల విజయభాస్కర్ రెడ్డి, గుండు శంకరావు, పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులకు వృత్తిపరమైన-సామాజిక భద్రత



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపకల్పన చేస్తున్న బీసీ రక్షణ చట్టం ముసాయిదా బిల్లులో నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి ప్రత్యేక స్థానం, రక్షణ కల్పించాలని ధన్వంతరి నాయి బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు సుందరపల్లి గోపాలకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన హామీ మేరకు బీసీ రక్షణ బిల్లుకు తుది రూపు ఇస్తున్నట్లు ఈనాడు దినపత్రికలో వచ్చిన వార్తలపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ప్రకటన విడుదల చేశారు. ప్రకటనలోని ముఖ్యమైన ముఖ్యాంశాలు: కుల దూషణలు, కించపరిచే సంభాషణలపై నిషేధం : రాజకీయ రంగాలు, సినిమా మాధ్యమాలు మరియు దైనందిన సంభాషణల్లో నాయి బ్రాహ్మణ కులాన్ని కించపరిచే విధంగా, ఆత్మన్యూనతా భావానికి గురిచేసేలా కొన్ని సామెతలు, పదప్రయోగాలను నిత్యం ఉపయోగిస్తున్నారు. దీనివల్ల మా సమాజం తీవ్ర మనోవేదనకు గురవుతోంది. ఇటువంటి పదప్రయోగాలను, హేళనలను నేరంగా పరిగణించే నిబంధనలను చట్టంలో స్పష్టంగా చేర్చాలి. భౌతిక దాడులు -- పోలీసు రక్షణ: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇప్పటికీ నాయి బ్రాహ్మణులపై కుల దూషణలు, భౌతిక దాడులు జరుగుతూనే ఉన్నాయి. భయభ్రాంతుల వల్ల బాధితులు పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసే ధైర్యం కూడా చేయలేకపోతున్నారు. కొత్తగా రాబోయే చట్టం ద్వారా వీరికి ప్రత్యేక రక్షణ కల్పించి, దోషులపై కఠిన చర్యలు తీసుకునేలా చూడాలి. కులాంతర జీవనోపాధి (వృత్తి) ఆక్రమణల నుండి రక్షణ: తరతరాలుగా వస్తున్న క్షౌర వృత్తి నాయి బ్రాహ్మణుల ప్రధాన జీవనాధారం. అయితే, నేడు కార్పొరేట్ సంస్థలు, ఇతరులు ఈ రంగాన్ని కబ్జా చేస్తూ బహుళ స్థాయి వ్యాపారాలుగా మార్చడంతో సాంప్రదాయ నాయి బ్రాహ్మణ కుటుంబాలు ఉపాధి కోల్పోయి వీధిన పడుతున్నాయి. మా సాంప్రదాయ వృత్తిని, ఆర్థిక జీవన విధానాన్ని పరిరక్షించేలా చట్టపరమైన నిబంధనలు రూపొందించాలి. సమాజంలో నాయి బ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా, వారి కుటుంబాలకు పూర్తిస్థాయి భద్రత చేకూరేలా సదరు బీసీ రక్షణ బిల్లులో ప్రత్యేక సెక్షన్లు కేటాయించాలని ధన్వంతరి నాయి బ్రాహ్మణ సమాఖ్య కోరుతోంది. ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మరియు ముసాయిదా కమిటీ సభ్యులు మా సమాజం ఎదుర్కొంటున్న ఈ పీడనలను దృష్టిలో ఉంచుకుని, చట్టంలో తగిన న్యాయం చేస్తారని ఆశిస్తున్నమ్మన్నారు.

# విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి




యు కొత్తపల్లి ఆగస్టు 6(జి ఎస్ బి వార్త ) : డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐ ఎంక్వైరీ వేయాలని ఈ అక్రమాలకు కారకుడైన విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని, పిఠాపురం వైకాపా ఇన్చార్జి, వంగా గీతా విశ్వనాద్ అన్నారు ఉప్పాడ రింగ్ రోడ్డు సెంటర్లో గురువారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీలో మోసపోయిన అభ్యర్థులు వైకాపా రాజకీయ నాయకులుదీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగా గీతా విశ్వనా మాట్లాడుతూఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని మరియు నిరుద్యోగ భృతి 3000 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వైకాపమండల కన్వీనర్ ఆనాల సుదర్శన్,గండేపల్లి బాబీ,వైస్ ఎంపిపిలు మాదిరెడ్డి దొరబాబు,చెట్టుబత్తుల సురేష్ కుమార్,(నాని)రావుచిన్నరావు కారే శ్రీనివాస్,బత్తులసాయి, కొప్పనశివ, వడిశెట్టి నారాయణ రెడ్డి,జ్యోతుల బాబులు,మెడే సుర్యప్రకాశరెడ్డి,గోరిసకాపురెడ్డి కటారిచంటి బాబు గాది గంగ బాబు, విప్పర్తి వేణుగోపాల్ వడ్డి నాగమణి, వర్దినీడి, సుజాత, సుధారాణి, గోపి హరిబాబు, గోగు జాన్,మేరుగు ఎల్లాజీ రావుల మాధవరావు, కొత్తెం దత్తుడు తదితరులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు

# జక్కంపూడి పూడి 73వ జయంతి



యు కొత్తపల్లి ఆగస్టు 6(జి ఎస్ బి వార్త ) : దివంగత నేత మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు 73వ జయంతిని కొత్తపల్లి మండలం ఉప్పాడ రింగ్ రోడ్డు సెంటర్ లో ఘనంగా నిర్వహించా రు. జక్కంపూడి చిత్ర పటానికి వంగ గీత విశ్వనాధ్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకు కట్ చి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో రావు చిన్నారావు, ఆనాల సుదర్శన్ జ్యోతుల బాబులు బత్తుల నాథ సాయిరాం, కోప్పన శివ, కారే శ్రీనివాస్, మేరుగు ఎల్లజీ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ గాయకుడు గద్దర్ వర్థంతి

ముమ్మిడివరం. ఆగస్టు ( జియస్ బి వార్త) అంబేడ్కర్ వాది భావ కవి, విప్లవగాయకుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్‌హౌ వర్ధంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ మెమోరల్స్ సొసైటీ తోపాటు అభ్యుదయ సంఘాలు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. గురువారం నగర పంచాయతీ పరిధిలోని బుద్ధ పార్క్ వద్ద గద్దర్ 3 వర్ధంతి వడ్డి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తోలుత అంబేద్కర్, గద్దర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గద్దర్ ప్రజా చైతన్యానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. గద్దర్ ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ప్రజలకే కాకుండా దేశ వ్యాప్తంగా అంబేద్కర్ భావ జాలాన్ని వాడవాడల ప్రచారం చేసిన మహన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దోనిపాటి ఆంజనేయులు, కాశి బాబు జగ జీవన్ రామ్, సింహాద్రి వర్యా, సిద్ధార్థ కుమార్,అప్పారావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పిఠాపురం బ్రాంచ్ కెనాల్,ఇతరజలవనరుల కాలువల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్



పిఠాపురం/గొల్లప్రోలు ఆగస్టు 6:(జిఎస్ బి వార్త) : పిఠాపురం బ్రాంచ్ కెనాల్ కింద ఉన్న ఆయకట్టుచివరి భూముల వరకు సాగు నీటిని సమర్థవంతంగా అందించేలా,కాలువ అభివృద్ధి పనులను శర వేగంగా మరియు అత్యంత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జలవనరుల శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలు జలవనరుల శాఖ అధికారులతో కలిసి పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతా లలో విస్తృత పర్యటన చేశారు. ఈ పర్యటన లో భాగంగా గొల్లప్రోలు కొత్త కలింగలు,బలకట్టు, నల్లకొండ, గాలికొండ ప్రాంతాల్లో జరుగుతున్న కాలువ అభివృద్ధి పనులను, రాజా రావు బహాదుర్ చెరువు అభివృద్ధి పనులను, చెరువు మిగులు జలాల నిర్వహణను పరిశీలించారు. అలాగే 12వ షూయి స్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపుతీరును, కాండ్రకోట - పిఠాపురం కాలువ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచ నలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రైతులకు సాగునీటి కొరత తలెత్తకుండా ప్రతిపాదనల ప్రకారం పనులన్నీ నిర్దేశిత కాలపరిమితి లోగా పూర్తి కావాలని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యత లోపించ కుండా ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవే క్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైన్ కలెక్టర్ ప్రియ,ధవలేశ్వరం సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్.ఇ.) పి. శ్రీనివాస్, గోదావరి డెల్టా చైర్మన్ ఎం సునీల్ కుమార్,జల వనరుల శాఖ ఈ ఈ శేషగిరిరావు, డివిజనల్ ఇంజనీర్లు సంతోష్ కుమార్ రవి కుమార్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కోరుకొండలో బంగారు వరలక్ష్మి కానుక సీజన్-4 విజయవంతం....



కోరుకొండ ఆగస్టు 6( జి.ఎస్.బి వార్త) : కోరుకొండ మండలం, జంబూపట్నం గ్రామం, శ్రీరాజా ఫంక్షన్ హాల్ లో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బంగారు వరలక్ష్మి కానుక సీజన్-4 లక్కీడ్రా కార్యక్రమం విజయవంతమైయింది. తొలిత ఈ కార్యక్రమానికి విచ్చేసిన కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవిగంగారత్నం దంపతులకు అర్చకులు పూర్ణ కలశం, పూలమాలలతో ఘన స్వాగతం పలికి, వేదమంత్రాలతో ఆశీర్వాదాలు అందించారు. కంబాల శ్రీనివాసరావు దంపతులు వరలక్ష్మి దేవికి పూజలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వాలన చేసి, జాతీయ గీతాన్ని ఆలపించి, లక్కీడ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలు గ్రామాల నాయకులు కంబాల శ్రీనివాసరావు, దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా మూర్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో, శ్రావణమాసంలో మహిళలు ఎంతో సంతోషంగా వరలక్ష్మి పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో వరలక్ష్మి కానుక కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమానికి మహిళల నుంచి విశేష స్పందన రావడంతో, ఈ ఏడాది కూడా బంగారు వరలక్ష్మి కానుక సీజన్ -4 ప్రారంభిం చామన్నారు. గత నెల 11 తేదీ నుంచి ఇప్పటివరకు పలు గ్రామాలల్లో సుమారు 50 వేలు పట్టు చీరలను మహిళలకు ఉచితంగా పంపిణీ చేశానన్నారు. మహిళలు ఎంతో శక్తివంతులని, కుటుంబాన్ని సమర్థవంతంగా నడపగలిగే సామర్థ్యం వారికే ఉందన్నారు. అందుకే మహిళలకు ఇన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. మన దేశం విశ్వగురువు అని, మన సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవన్నారు. ఆలయాలపై హిందువులు పై జరుగుతున్న దాడులను చూసి, హైందవ ధర్మాన్ని పరిరక్షించాలనే సంకల్పంతో రామసేన సంస్థను స్థాపించి, ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. అలాగే ఏ ఆధారం లేని వికలాంగులు, వృద్ధులు, మహిళలు 250 మందికి ప్రతి నెల ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నానని పేర్కొన్నారు. మూడు నియోజకవర్గాల్లో కోట్లాది రూపాలు ఖర్చు చేసి 18 రకాల సేవలను నిర్వహిస్తున్నానని అన్నారు. అనంతరం లక్కీడ్రా నిర్వహించి, డ్రాలో గెలిపొందిన 103 మంది మహిళలకు కంబాల శ్రీనివాసరావు, దంపతులు బంగారు వరలక్ష్మి రూపులు, పట్టుచీరలను ఉచితంగా పంపిణీ చేసారు. అలాగే లక్కీడ్రాలో రూపులు రాని 600 మంది మహిళలకు పట్టు చీరలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 లోపు పంట రుణాలకు సంబంధించి ఇన్సూరెన్స్ ప్రీమియం లను కట్ చేయండి : బ్యాంకర్లతో తాసిల్దార్ సునీత

కోరుకొండ ఆగస్టు 6 (జి ఎస్ బి వార్త) : కోరుకొండ మండలం నకు సంబంధించి వివిధ బ్యాంకుల వద్ద పంట రుణాలు తీసుకున్నటువంటి రైతులకు సంబంధించి పంటల భీమా ప్రీమియంను కట్ చేసుకోవాలని బ్యాంకర్లను కోరుకొండ తహసిల్దార్ సునీత కోరారు. గురువారం మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో వ్యవసాయ శాఖధికారి, లీడ్ బాంక్ మేనేజర్ కోరుకొండ మండలంలోని బ్యాంకు బ్రాంచ్ మేనేజర్లకు, జూూా లకు ఏతీశీజూ ఇన్సూరెన్సు నిమిత్తం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ సునీత మాట్లాడుతూ ఇప్పటివరకు ఆయా బ్యాంకులలో రుణాలు తీసుకున్న రైతులకు సంబంధించి పంట బీమా కు సంబంధించి ఇన్సూరెన్స్ ప్రీమియంను ఆగస్టు 15 లోపు మినహాయించుకోవాలని అన్నారు. దీనివలన భవిష్యత్తులో సాగునీటి కొరత సంభవించి రైతుల యొక్క పంట దిగుబడి నష్టపోయినప్పటికీ ఇన్సూరెన్స్ ద్వారా వారు నష్టం నుండి బయటపడవచ్చు అని తాసిల్దార్ సునీత పేర్కొన్నారు.






# కరప కాశీ వారహి అమ్మవారి కి కూరాడ, జెడ్ భావారం నుండి సారె



కరప (జిఎస్ బి వార్త) : కరప మండలం కొరిపల్లి కాశీ వారహి అమ్మవారి కి ముత్తయిదువులు గ్రామస్తులు తో ర్యాలీగా తరలివచారు. సుమారు 100రకాల పిండివంటలు, పళ్ళు, ప్రసాదాలు తీసుకొచ్చారు. ఆలయ ధర్మకర్త చిక్కాల దొరబాబు భక్తులు తీసుకొచ్చిన పిండివంటలు ప్రతి శుక్రవారం అమ్మవారి కుంకుమార్చన అనంతరం వేల సంఖ్యలో లో వచ్చేభక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాట్లు చేసి పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో పుల్లయ్య ప్రసాద్, ఉమేష్ అర్చకులు సుబన్న, భద్రం తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీపై వైసీపీది ఫేక్ నిరసనలు ఉనికిని కాపాడుకునేందుకే వనమాడి కొండబాబు



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : మెగా డీఎస్సీ నియామకాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు, నిరసనలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవేనని, వైసిపి పార్టీ తన ఉనికిని కాపాడుకొనుందుకు ఫేక్ నిరసనలు చేపడుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 16 వేల డీఎస్సీ పోస్టులను పూర్తి పారదర్శకతతో భర్తీ చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, మెగా డీఎస్సీపై వైసీపీ చేపడుతున్న నిరసనల్లో అసలు విద్యార్థులు లేరని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం వైసీపీ పార్టీ కూటమి ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీపై అసత్య ప్రచారం చేస్తోందని, కూటమి ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ నియామకాలను అడ్డుకునేందుకు వైసిపి పార్టీ దొంగ సంతకాలతో హైకోర్టులో కేసులు కూడా వేసిందని, వాటిని అన్నింటినీ ఎదుర్కొని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పూర్తి పారదర్శకతతో 16 వేల మెగా డీఎస్సీ నియామకాలను పూర్తి చేసిందని, ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా యువతను మోసం చేసిన జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు డీఎస్సీపై మాట్లాడటం హాస్యాస్పదమని, డీఎస్సీలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న వైసీపీ ఆధారాలతో ముందుకు రావాలని సవాల్ విసిరారు. ఇప్పటికే మంత్రి నారా లోకేష్ పలుమార్లు బహిరంగ చర్చకు ఆహ్వానించినా జగన్ రెడ్డి స్పందించలేదని, డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన 16 వేల మంది అభ్యర్థులు వైసీపీ ఆరోపణలతో నేడు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారని, ఐదేళ్లు అవకాశం ఇవ్వని గత వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు తాము కష్టపడి సాధించిన ఉద్యోగాలను కూడా అపవాదులు వేయడం బాధాకరమని అభ్యర్థులు వాపోతున్నారని, కూటమి ప్రభుత్వం ప్రతి ఏడాది ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ముందుకు సాగుతుందని, రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాల కల్పన కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే వైసీపీ పార్టీ ప్రతి అంశాన్ని కోర్టులకు తీసుకెళ్లి అడ్డంకులు సృష్టిస్తోందని, రాష్ట్ర ప్రజలు వైసిపి పార్టీని 11 సీట్లకు పరిమితం చేసి చీకొట్టిన బుద్ధి రాలేదని కొండబాబు పేర్కొన్నారు.

# అడ్డతీగల ఆశ్రమ బాలికల పాఠశాలలో రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు ఆకస్మిక తనిఖీ

అడ్డతీగల,(జిఎస్‌బి వార్త),ఆగస్టు6: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజి మాల దేవి గురువారం అడ్డతీగల ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులు, వంటశాల, స్టోర్‌రూమ్, హాస్టల్ గదులు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి భోజనం, అల్పాహారం,వసతి, తాగునీరు తదితర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యత, పరిశుభ్రత,హాస్టల్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యూ కృష్ణమోహన్, అడ్డతీగల ఎంఈఓలు రమేష్, పి.శ్రీనివాస్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.శాంతిమతి పాఠశాల నిర్వహణ వివరాలను సభ్యురాలికి వివరించారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.